TGTEL/25/A3750
... నిజమే ...
# నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 173 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . గురువారం 21 మే 2026 వెల 4:00

## 5లక్షల బీమాతో పాటు సామాన్యులకు భారీ వరాలు..
### జూన్ 2 ముహూర్తం ఫిక్స్! - రేవంత్



**హైదరాబాద్, మే 20 (నిజాయితీ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విభిన్న వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ వరాలను ప్రకటించబోతోంది. జూన్ 2న రానున్న తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని యంత్రాంగం సరికొత్త సంక్షేమ పథకాల అమలుకు సర్వం సిద్ధం చేస్తోంది. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు, సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరటనిచ్చే పలు నిర్ణయాలను ఆ రోజే అధికారికంగా వెల్లడించనున్నారు. రూ. 5లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా త్వరలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో వీటికి సంబంధించిన తుది విధివిధానాలు ఖరారు కానున్నాయి. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ధ్యేయంగా రేవంత్ ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం కింద నమోదైన లబ్ధిదారులకు రూ. 5 లక్షల బీమా సౌకర్యం లభిస్తుంది. ప్రస్తుత బడ్జెట్‌లో ఇందుకోసం సర్కారు సుమారు రూ. 4 వేల కోట్లను ప్రత్యేకంగా కేటాయించింది. కొత్త పెన్షనర్ లు పండుగ చేసుకునే రోజు జూన్ 2వ తేదీన ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ బీమా సంస్థ 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్' (గా×జ) అధికారుల మధ్య ఈ ప్రాజెక్టుపై అధికారిక ఒప్పందం జరగనుంది. అంతేకాదు చాలా కాలంగా సామాజిక పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ఈ ఆవిర్భావ దినోత్సవం తీపి కబురు అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా అదనంగా మరో రెండు లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 2 నుంచే ఇందిరమ్మ రెండో విడత నిధులు ఖాతాల్లో దీనితో పాటు, సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలనుకునే నిరుపేదల కోసం ఉద్దేశించిన 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం రెండవ విడతకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. జూన్ 2 నుంచే ఈ పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లోకి గృహ నిర్మాణ ఆర్థిక సహాయ నిధులు విడుదల కానున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల చిరకాల డిమాండ్‌ను నెరవేరుస్తూ, జూన్ 2 నుండి పూర్తి స్థాయి డిజిటల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయనున్నారు. డిజిటల్ హెల్త్ కార్డులు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్య సేవలు పొందేలా 'ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్' ద్వారా డిజిటల్ హెల్త్ కార్డుల వసతి కల్పిస్తున్నారు. మరోవైపు విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పుల్లో భాగంగా, ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నారు. భవిష్యత్తులో వీరికి ఉదయం పూట అల్పాహారం కూడా అందించే యోచనలో యంత్రాంగం ఉంది. జూన్ 2 నుండే సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రామ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 'సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రామ్' జూన్ 2న ప్రారంభం కానుంది. దీని ద్వారా అభ్యర్థులకు విదేశాలలో ఉద్యోగాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇస్తారు. అదే రోజున హైదరాబాద్‌లోని సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిలో పాక్షికంగా వైద్య సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు



**హైదరాబాద్, మే 20 (నిజాయితీ):** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (MCRHRD) లోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో హెచ్‌ఆర్‌డి వైస్ చైర్‌పర్సన్ శాంతి కుమారి, కోర్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి ఉషా రాణి ఉన్నారు. ముఖ్యమంత్రి గారిని కలిసిన వారిలో శిక్షణలో ఉన్న ఐఏఎస్‌లు ఎట్టబోయిన సాయి శివాని, సచిన్ బసవరాజ్ గుత్తూర్, పోతరాజు హరి ప్రసాద్, పారస్ కుమార్, పి.సురేష్, నెలటూరు శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



**హైదరాబాద్, మే 20 (నిజాయితీ):** రాష్ట్రంలో తీవ్రమైన వడ గాలులు, ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకు వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే వెంటనే తగిన వైద్య సహాయం అందించాలని చెప్పారు.

పట్టణ ప్రాంతాల్లో అవసరమైన మేరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్న ప్రయాణాలు చేయకుండా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు.

## హైదరాబాద్ అవతలి ప్రాంతాల్లో కూడా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఏర్పాటు - సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 19 (నిజాయితీ):** తెలంగాణలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (GCC) ఏర్పాటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్ మహానగరానికే పరిమితం కాకుండా జిల్లాలకు కూడా విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ అవతలి ప్రాంతంలో కూడా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసేలా ప్రత్యేకంగా జీసీసీ పాలసీ (GCC Policy) రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ హైవేల వెంట జీసీసీలు, డేటా సెంటర్లు ఏర్పాటు చేసేలా ఆయా సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. ఐటీ, పరిశ్రమల శాఖ సంబంధిత అంశాలపై మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి గారు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఐటీ, ఇతర ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "బియాండ్ క్యూర్" (కోర్ అర్బన్ రీజియన్ అవతలి) ప్రాంతాలను గుర్తించి అక్కడ ఐటీ, డేటా సెంటర్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఐటీ విస్తరణ పెద్దగా లేని చోట్ల కూడా డేటా సెంటర్ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ (Bharat Future City)లో ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో పాటు పర్యావరణహిత నెట్-జీరో విధానాలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఇండస్ట్రియల్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన ఐదు ప్రాంతీయ వైద్య పర్యాటక కేంద్రాల్లో ఒకటి ఫ్యూచర్ సిటీలో అంతర్భాగమైన హెల్త్ సిటీలో ఏర్పాటయ్యేలా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపాలని ఆదేశించారు. అవసరమైతే ప్రధానమంత్రితో స్వయంగా మాట్లాడుతానని ముఖ్యమంత్రి చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ప్రతిపాదిత ఏఐ సిటీ (AI City) పనులను వెంటనే ప్రారంభించా లన్నారు. ప్రపంచంలోనే గొప్ప సదుపాయాలు ఉండేలా ఏఐ సిటీ నిర్మాణం ఉండాలన్నారు. ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ కారిడార్ లో వివిధ కంపెనీలకు సంబంధించిన ప్రాంగణాల్లో శంకుస్థాపనలకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అక్కడ స్థాపించే కంపెనీలన్నీ నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో ఒప్పందాలు కుదుర్చుకునేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను మరింతగా ప్రోత్సహించే డైనమిక్ ఏజెన్సీగా, ఇన్వెస్టర్లకు ఎండ్-టు-ఎండ్ సేవలు అందించే వ్యవస్థగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఇందులో ఐటీ, పరిశ్రమల శాఖల అధికారులతో పాటు ఇంధన, ఆర్థిక శాఖల సీనియర్ అధికారులను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించాలన్నారు.

పారిశ్రామికవేత్తలు హైదరాబాద్ చేరుకున్నప్పటి నుంచి కార్యకలాపాల ప్రారంభం అయ్యే వరకు ఆయా సంస్థల అవసరాలన్నింటినీ సమన్వయం చేసేందుకు ప్రత్యేక ఎస్కార్ట్ ఆఫీసర్‌ను కేటాయించాలని చెప్పారు. మూడు నెలల వ్యవధిలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ ఆపరేటర్లకు బదులుగా టి-ఫైబర్ (T`Fiber) ఇంటర్నెట్ కనెక్షన్‌ను వినియోగించేలా ప్రణాళికలు రూపొం దించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ఆరు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు టి-ఫైబర్‌కు మారడం ద్వారా 54 కోట్ల రూపాయల విలువైన ఆర్డర్లు వచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, టీజీఐఐసీ వీసీ&ఎండీ కె.శశాంక, ఐటీ&సీ జాయింట్ సెక్రటరీ శ్రీ అనుదీప్ దురిశెట్టి గారు, పరిశ్రమల శాఖ కమిషనర్ & డైరెక్టర్ శ్రీ నిఖిల్ చక్రవర్తి గారు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మీడియా అక్రిడిటేషన్ కార్డుల అందజేసిన నారాయణపేట కలెక్టర్



**నారాయనపేట, మే 20 (నిజాయితీ):** జిల్లాలో పని చేస్తున్న గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు 2026 – 2028 కాల వ్యవధి కోసం మంజూరైన తొలి విడత అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ సిహెచ్ ప్రియాంక బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో లాంఛనంగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, మీడియా జిల్లా ప్రతినిధులు, డీపీ ఆర్వో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా కార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎం ఏ రషీద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె. నారాయణ రెడ్డి, కే.భీమ్ సేన్ రావు,శ్రీధర్ రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, రఫీ, మధుకర్, తాకి ,తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ పోక్సో కేసుతో పాటు కొత్త పార్టీపై నోరువిప్పిన కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, మే 19 (నిజాయితీ):** బండి భగీరథ్ పోక్సో తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర సంచలనం రేపుతున్న బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చివరకు పెదవి విప్పారు. తన కుమారుడి చుట్టూ తిరుగుతున్న వివాదాలు, ఆ తర్వాత తలెత్తిన రాజకీయ పరిణామాలపై ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. ఇదే సమయంలో కొత్త పార్టీ పెడతానని వస్తున్న వార్తలపై స్పందించారు.

కొత్త పార్టీ వార్తలపై బండి సంజయ్ చెప్పిందిదే తాను భారతీయ జనతా పార్టీని వీడి సరికొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు వస్తున్న ఊహాగానాలను ఆయన తీవ్రంగా ఖండించారు.చనిపోయినా నాపై కాషాయ జెండానే ఉండాలి అన్నారు బని సంజయ్ . తాను బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే ఒక సాదాసీదా నిబద్ధత గల కార్యకర్తనని బండి సంజయ్ స్పష్టం చేశారు. జాతీయవాద భావజాలం ఉన్న తాను కొత్త పార్టీ పెడతాననడం కేవలం ప్రత్యర్థుల మైండ్ గేమ్ మాత్రమేనని కొట్టిపారేశారు.

తన రాజకీయ ప్రస్థానం ఈ పార్టీలోనే ముగుస్తుంది ఉరిశిక్ష పడే ఖైదీకి కూడా చివరి కోరిక అడుగుతారని, అలాగే ఒక నిజమైన బీజేపీ కార్యకర్తను అడిగితే తను మరణించిన తర్వాత భౌతికకాయంపై కాషాయ జెండాను కప్పాలని కోరుకుంటాడని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. తాను కూడా అదే కోరుకుంటానని, తన రాజకీయ ప్రస్థానం ఈ పార్టీలోనే ముగుస్తుందని తేల్చి చెప్పారు. తన కుమారుడు భగీరథ్ ఎదుర్కొంటున్న కేసు గురించి బండి సంజయ్ మాట్లాడుతూ, చట్టంపై మరియు న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. కన్నకొడుకుని పోలీసులకు అప్పగించిన తండ్రిని ఈ సమాజంలో ఏ కన్నతండ్రి అయినా తన సొంత కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించిన సందర్భాలు ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు.వివాదం గురించి తెలిసిన వెంటనే, విచారణ సజావుగా సాగాలనే ఉద్దేశంతో తానే స్వయంగా చట్టపరమైన ప్రక్రియకు సహకరిస్తూ కొడుకును పోలీసుల ఆధీనంలోకి పంపినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, న్యాయం

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

నిజాలను నిర్భయంగా
ప్రజల ముందుకు తీసుకు వెళ్లే
తెలుగు దినపత్రికతో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని
జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
9441946907

## బండి భగీరథ్ పోక్సో కేసుతో పాటు కొత్త పార్టీపై నోరువిప్పిన కేంద్రమంత్రి బండి సంజయ్

### మొదటి పేజీ తరువాయి

గెలుస్తుందనే నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. కేటీఆర్ ఫేక్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతున్నారు కుమారుడి వివాదాన్ని సాకుగా చూపి తనను కేంద్ర మంత్రిమండలి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్న గులాబీ పార్టీ నాయకులపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంటులో కనీసం ఒక్క సభ్యుడు కూడా లేరని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెరవెనుక ఉండి ఒక పెద్ద 'ఫేక్ మీడియా ఫ్యాక్టరీ'ని నడుపుతున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా ద్వారా మాపై దుష్ప్రచారం తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబ అహంకార పాలనను, గడీల వైభవాన్ని కూకటివేళ్లతో పెకలించింది తామేనన్న కోపంతోనే.. సోషల్ మీడియా ద్వారా తమపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



రాజకీయ కుట్రలతో తమ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**తాడూరు, మే 20 (నిజాయితీ):** తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో బాలల రక్షణ, బాల్యవివాహాల నిర్మూలన, విద్య ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి గ్రామ ప్రజలకు బాలల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, 6 సంవత్సరాలు దాటిన ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలో చదువుకోవాలని సూచించారు.





18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేయరాదని, బాల్యవివాహాలు వారి భవిష్యత్తు లక్ష్యాలను దెబ్బతీస్తాయని వివరించారు. ప్రస్తుతం అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, చిన్న వయసులో పెళ్లిళ్లు చేయకుండా విద్యాభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అమ్మాయి చదువుకుంటే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సింగిల్ పేరెంట్ కుటుంబాల్లోని పిల్లలు ఆర్థిక లేదా కుటుంబ పరిస్థితుల వల్ల చదువుకు దూరమైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందితే ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో వసతి కల్పించి విద్య కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్యవివాహాల సమాచారం ముందుగానే అందిస్తే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాలికల చదువును కొనసాగించేలా చూడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్లు లలిత, సురేష్ పాల్గొని చైల్డ్ హెల్ప్‌లైన్ అందించే సేవల గురించి వివరించారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక

**నారాయణపేట మే 20 (నిజాయితీ):** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉందని దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులు ధన్యులు అని, వాళ్లను పెంచడం గొప్ప విషయం అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహ ఆవరణలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ( అలింకో), విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరు కాగా, పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, డీ ఈ ఓ గోవింద రాజులు, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ పీ ఆర్ వో రషీద్, సెక్టొరియల్ అధికారులు రాజేంద్ర కుమార్, నాగార్జున రెడ్డి, ఏం ఈ వో బాలాజీ, మధ్యాహ్న భోజన సమన్వయ కర్త యాదయ్య శెట్టి, అలిమ్ కో ప్రతినిధులు రోహిణి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పూజ, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన దివ్యంగ పిల్లలకు, వారి తల్లిదండ్రులు, అతిథులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల చదువు, ఎదుగుదల ఎక్కడా అగవద్దన్నారు. ప్రభుత్వం మీ కోసం ఉందని దివ్యాంగులకు ఆమె భరోసా ఇచ్చారు. ఏదైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వారి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ పరంగా తాము ముందు ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ.. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పది ఫలితాలలో దివ్యంగ విద్యార్థి 416 మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలోని భవిత సెంటర్ తో పాటు 11 నాన్ భవిత సెంటర్ల ను ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు 4 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సెక్టోరియల్ అధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. భారత



ప్రభుత్వం దివ్యాంగులకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తోందనీ, గతేడాది ఆగస్టు లో అలింకో సంస్థ శిబిరం నిర్వహించి ప్రత్యేక అవసరాలు గల 95 మంది విద్యార్థులకు 103 పరికరాలు పంపించినట్లు తెలిపారు. దివ్యాంగులకు చదువు లో అనేక రకాల ప్రాధాన్యత ఇస్తోందనీ, పదో తరగతి పరీక్షలలో వారికి రెండు పరీక్షలు మినహాయించిందని, ఉద్యోగాలలో రిజర్వేషన్ అవకాశం ఉందన్నారు. ఈ సారి పదో తరగతి పరీక్షలను 23 మంది దివ్యంగా విద్యార్థులు రాశారని, అందరూ పాస్ అయ్యారనీ, 100 శాతం ఉత్తీర్ణత సాధించారనీ చెప్పారు. 23 మంది లో ఒక విద్యార్థి అత్యధికంగా 416 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. పది తర్వాత దివ్యంగా విద్యార్థులు ఓపెన్ ఇంటర్ చదువుకోవచ్చని తెలిపారు. అనంతరం కలెక్టర్ పుర, మార్కెట్ చైర్మన్ లతో కలిసి దివ్యంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేశారు.

## రైస్ మిల్లర్లు వరి ధాన్యం వేగంగా అన్లోడ్ చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, మే 20 (నిజాయితీ):** రైస్ మిల్లర్లు వరి ధాన్యం వేగంగా అన్లోడ్ చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రైస్ మిల్లర్లు వరి ధాన్యం లారీలను ఎక్కువ సమయం నిరీక్షింప చేయకుండా వేగంగా అన్లోడ్ చేసుకోవాలని, అదేవిధంగా ధాన్యంలో కోతలు విధించడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం పరిధిలోని సాయి గోపాల ఇండస్ట్రీస్‌ను సందర్శించి వరి అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా, మండల పరిధిలోని పాతపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రం, చెలిమిల గ్రామ శివారులలో మెప్మా వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లర్లకు పలు కీలక సూచనలు చేశారు. రైస్ మిల్లర్లు వరి ధాన్యం లారీలను ఎక్కువ సమయం నిరీక్షింప చేయకుండా వేగంగా అన్లోడ్ చేసుకోవాలని, అదేవిధంగా ధాన్యంలో కోతలు విధించడానికి వీల్లేదని సూచించారు. రైతులు ధాన్యం యొక్క తేమ శాతం నిర్దేశించిన దానికన్నా తక్కువే ఇస్తున్నారన్నారు. వరి ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దని స్పష్టం చేశారు. అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, మిల్లులు మరియు గోదాముల వద్ద వేచి ఉన్న లారీలను వీలైనంత త్వరగా ఖాళీ చేయాలని సూచించారు. ట్రక్ షీట్లను వెంటనే వాట్సాప్ ద్వారా పీపీసీ ఇన్‌చార్జ్‌లకు పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. దీంతో ట్యాబ్ ఎంట్రీలు త్వరగా పూర్తై రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అవుతాయని తెలిపారు. పాత పల్లి, చెలిమెల గ్రామాల వద్ద వరి



కొనుగోలు కేంద్రాలను సందర్శించి దాన్యం నమోదు రిజిస్టర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ఇన్‌చార్జ్‌లకు సూచనలు చేస్తూ, తేమశాతాన్ని పరిశీలించి వెంటనే రైతులను నిరీక్షింప చేయకుండా తూకం చేసి లోడ్ చేయాలని సూచించారు. రైతులు వరిని శుభ్రపరిచి తీసుకురావాలని అవగాహన కల్పించాలని తెలిపారు. దీంతో మిల్లర్లు కోతలు విధించే ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ప్రశ్నించగా ట్రాన్స్పోర్ట్ కు సంబంధించి కొంత లారీల కొరత ఉందని రైతులు చెప్పగా అదనపు లారీ లు పంపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వరి ధాన్యం తరలింపు విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అదేవిధంగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని వర్షం వస్తే రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఇన్చార్జిలకు సూచించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, ఎంపీడీవో ప్రవీణ్, రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## జిల్లా విద్యాభివృద్ధికి కలెక్టర్ భరోసా

### విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తాం జిల్లా కలెక్టర్







**నారాయణపేట, మే 20 (నిజాయితీ):** నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల, నారాయణపేటలో జిల్లా వార్షిక విద్యా ప్రణాళిక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి గౌరవ జిల్లా కలెక్టర్ మేడమ్ ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి మార్గదర్శక ప్రసంగం చేశారు.

#### అకాడమిక్ బలోపేతానికి ప్రత్యేక చర్యలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేడమ్ విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యా నాణ్యతాభివృద్ధి, అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సమస్యల పరిష్కారం, అవసరమైన పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభ్యాస స్థాయిల పెంపు, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

#### ప్రణాళికాబద్ధంగా అకాడమిక్ కార్యక్రమాలు

జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే అన్ని అకాడమిక్ కార్యక్రమాలు సమగ్ర ప్రణాళికతో, స్పష్టమైన కార్యాచరణతో మరియు నిరంతర పర్యవేక్షణతో అమలు చేయబడతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఫలితాధారిత చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ మేడమ్ అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం విద్యాశాఖ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, ఎస్‌వో నాగార్జున రెడ్డి, సీఎస్ఎఫ్ ప్రతినిధులు శ్యామ్ సింగ్, జై, శ్రీహర్ష, ఆలోకిత్ ప్రతినిధులు సాయి ప్రమోద్, పవన్, నగేష్, ఎంఈఓలు నిజాముద్దీన్, ఆంజనేయులు, మాధవి, రాంరెడ్డి, గణేష్ సింగ్, బాలాజీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, చంద్రకళ, కిషోర్ మరియు అకాడమిక్ ప్యానెల్ సభ్యులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్లో NTR జన్మదిన వేడుకలు





**నాగర్‌కర్నూల్, మే 20 (నిజాయితీ):** సినీ యాక్టర్ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల జ్ఞానేశ్వర వాస్తల్యా మందిర్ బాలికల ఆశ్రమంలో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు జరిపారు. చిన్నారులచే కేక్ కట్ చేయించి శీతల పానీయాలు తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి కొట్ర శివ,అభిమానులు రాజు కుమార్,తాజ్,గిరిచారి,రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఏడాదికి ఒక్కసారే వికసించే వింత పుష్పం.

### పూలవనంలో కనువిందు చేస్తున్న ఫుట్‌బాల్ లిల్లీ



**ఓదెల, మే 20 (నిజాయితీ):** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో భూగోళంపై జీవించే ప్రతి జీవికి ఏదో ఒక ప్రత్యేకత కలిగి ఉంటుంది. అలాగే ఏడాది లో కేవలం ఒకే సారి పూసే అరుదైన మొక్క ఒకటి. మొక్క పుష్పాలు కేవలం మే నెలలోనే వికసించి అందరినీ ఆకట్టుకుంటాయి. పెద్ద కొమిర గ్రామానికి చెందిన మండల పత్రిక రిపోర్టర్ పని సుదర్శన్ మాధవి. ముదిరాజ్ దంపతుల పూల గార్డెన్ లో అరుదైన దృశ్యం దర్శనమిచ్చింది.

సంవత్సరంలో కేవలం మే మాసంలో ఒక్కసారి మాత్రమే పూసే స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్ ఫుట్బాల్ లిల్లీ వికసించింది. మొక్క వృక్షరాజ్యంలోని అమరిల్లిడేసి కుటుంబానికి చెందిది. దుంపకాండ మొక్క శాస్త్రీయ నామం స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్ కాగా భారత దేశంలో మొక్కను ఫుట్బాల్ లిల్లీ, బ్లడ్ లిల్లీ అనే పేర్లతో పిలుస్తుంటారు. బ్రిటిష్ కాలం నాటి నుండి మొక్క ఉనికి దేశంలో ఉంది. ఆసక్తి తో పదేళ్ల క్రితం మొక్క దుంపను తెచ్చి కుండీలో నాటారు సుదర్శన్ ప్రతి ఏటా మే నెలలో ఒక్క పువ్వు మాత్రమే వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. జూన్ నెల వరకు పుష్పాలు ఉంటాయని ఆ తరువాత అవి రాలి పోతాయి. ఆ తర్వాత వచ్చిన ఆకులు జనవరి వరకు మాత్రమే ఉండి ఎండిపోతాయి.

కేవలం దుంప మాత్రమే మట్టిలో దాగి ఉండి మే నెలలో మొగ్గలు తోడిగి పువ్వులు వస్తాయని, అందుకే మే పుష్పం అని పిలుస్తారని సుదర్శన్ చెప్పారు. ఒక్క సారి దుంప నేలలో పాతితే మొక్కకు మరణం ఉండకపోవడం విశేషం. ఇక సుదర్శన్ మాధవి ఇంట్లో ఫుట్ బాల్ లిల్లీ వికసించిన సమాచారం తెలుసుకొని గ్రామస్తులు చూసేందుకు క్యూ కట్టారు. అరుదైన పుష్పాన్ని చూసి అందరూ ముచ్చటపడుతున్నారు. ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన 'లిల్లీ' కనిపించి ఇది మా ఇంట్లో పుయ్యడం ఎంతో ఆనందంగా ఉంది అని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# జలమండలిలో అవినీతి జలగలు! : కుర్చీ వదలరు - అక్కడి నుంచి కదలరు




హైదరాబాద్ :మహానగరానికి తాగునీటిని అందించే జలమండలిలో అవినీతి ఆరోపణలు మళ్లీ తీవ్ర చర్చకు దారితీశాయి. నల్లాల కనెక్షన్ల మంజూరు నుంచి భారీ ప్రాజెక్టుల నిర్మాణాల వరకు అక్రమాలు సాధారణ వ్యవహారంగా మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జలమండలి ప్రాజెక్టుల విభాగం జనరల్ మేనేజర్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించి భారీ స్థిర, చరాస్తులను గుర్తించడం ఈ వ్యవహారాన్ని మరింత సంచలనంగా మార్చింది. ఈ ఘటనతో జలమండలిలో సంవత్సరాలుగా కొనసాగుతున్న అవినీతి వ్యవస్థపై మరోసారి చర్చ మొదలైంది. కుర్చీ వదలరు : జల మండలిలో నిర్మాణాలు, అభివృద్ధి పనులన్నింటినీ పర్యవేక్షించే ప్రత్యేక ప్రాజెక్టుల విభాగం ఉంది. ఈ విభాగంలో ఒకసారి పోస్టింగ్ వచ్చిన అధికారులు పదవీ విరమణ వరకు అక్కడే కొనసాగడం సాధారణంగా మారిందని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. మేనేజర్‌గా చేరిన అధికారులు ఉన్నత పదవులకు ఎదిగినా, అదే విభాగంలో కొనసాగుతుండటం అనుమానాలకు తావిస్తోంది. ఒకేచోట చాలా కాలం పని చేయడం వల్ల వ్యవస్థలో పారదర్శకత తగ్గి, అవినీతికి అవకాశాలు పెరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రాజెక్టుల్లో అంచనాల పెంపు ఆరోపణలు : జలమండలిలో ప్రతి సంవత్సరం రూ. వందల కోట్ల విలువైన నిర్మాణాలు, అభివృద్ధి పనులు జరుగుతుంటాయి. ఈ పనుల్లో అంచనాలను కృత్రిమంగా పెంచడం, అత్యవసర పనుల పేరిట ఒకే పనులను పలుమార్లు చూపించడం, పనులు చేయకుండానే బిల్లులు చెల్లించడం వంటి ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. భారీ ప్రాజెక్టుల్లో పనుల నాణ్యత కంటే కాంట్రాక్టుల విలువపై ఎక్కువ దృష్టి పెడుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఫలితంగా ప్రజా ధనం దుర్వినియోగమవుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎస్టీపీ నిర్మాణాల్లో ప్రశ్నలు : హైదరాబాద్? నగరంలో ప్రస్తుతం మురుగు నీటి శుద్ధి ?ప్రస్తుతం మురుగు నీటి శుద్ధి కేంద్రాలైన ఎస్టీపీల నిర్మాణం విస్తృతంగా కొనసాగుతోంది. ఈ పనులను పర్యవేక్షించే బాధ్యత ప్రాజెక్టుల విభాగంపై ఉంది. ఇటీవల ఏసీబీకి చిక్కిన జీఎం కుమార్ కూడా అనేక ఎస్టీపీ పనులను పర్యవేక్షించినట్లు సమాచారం. దీంతో ఈ నిర్మాణాల నిర్వహణ, ఖర్చుల అంచనాలు, కాంట్రాక్టుల కేటాయింపులపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఓఅండ్ఎం విభాగంలోనూ అవినీతి ఆరోపణలు : ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ విభాగంలో కూడా అవినీతి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇంటి నీటి కనెక్షన్ల నుంచి కమర్షియల్ కనెక్షన్ల వరకు డబ్బులు చెల్లించకపోతే పనులు ముందుకు కదలవని బాధితులు ఆరోపిస్తున్నారు. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలకు అవసరమైన ఫీజుబిలిటీ ధ్రువపత్రాల కోసం భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. డబ్బులు చెల్లించని దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పారదర్శకతపై పెరుగుతున్న ప్రశ్నలు : జలమండలి వంటి ప్రజలకు అత్యవసర సేవలు అందించే సంస్థలో అవినీతి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. నీటి సరఫరా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలంటే పారదర్శకత, అధికారుల బదిలీ విధానంలో మార్పులు, కఠిన పర్యవేక్షణ అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. తాజా ఏసీబీ దాడులతో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయా అనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది.

# జనగణనలో కులగణన చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ హర్షం



హైదరాబాద్, మే 20: జనగణనలో కులగణన చేపట్టాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు తీర్పును టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్వాగతించారు. సామాజిక, ఆర్థిక అసమానతలను సరిచేయడానికి కులగణన అత్యంత అవసరమని చెప్పుకొచ్చారు. కులగణన చేయాలని కాంగ్రెస్ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోందన్నారు. రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' సందర్భంగా దేశవ్యాప్తంగా కులగణన అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. సామాజిక న్యాయ సాధనకు కులగణన కీలకమన్నారు. వెనుకబడిన వర్గాలకు వారి జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే సమగ్ర కులగణన తప్పనిసరి అని స్పష్టం చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో చేపట్టిన కుల సర్వే విజయవంతమైందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జనగణనలో కులగణన చేయాలన్న సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని ప్రభుత్వ సలహాదారు వీ. హనుమంతరావు అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు చరిత్రాత్మకమైనదన్నారు. న్యాయవ్యవస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. 60 కోట్ల ప్రజలకు న్యాయం ఉంటామని తెలిపారు. కులగణన చేయాలని రాహుల్ గాంధీ ఆలోచన చేశారని.. రేవంత్ ప్రభుత్వం కులగణన చేసిందని తెలిపారు. బీసీలు ఎదగడం మోదీ ప్రభుత్వానికి ఇష్టం ఉండదని వీహెచ్ విమర్శించారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో పట్టుపడిన హైగ్రేడ్ గంజాయి..




హైదరాబాద్: శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ. 3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇటీవల గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, బంగారం వంటి విలువైన వస్తువులు తరలిస్తూ స్మగ్లర్లు భారీగా పట్టుపడుతున్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్- ఇలా చేశారంటే పాస్ అవ్వడం వెరీ ఈజీ!

: ద్విచక్ర వాహనం మన ఇంట్లో ఉంటే చాలు దానిని నడపాలని అందరికీ భలే సరదాగా ఉంటుంది. కానీ లైసెన్స్ లేకుండా బండితో రోడ్డెక్కితే జరిమానా పడే అవకాశముంది. లైసెన్స్ తీసుకుందామని ఫీజు కట్టి రవాణా శాఖ కార్యాలయానికి వెళ్తే ఆన్‌లైన్ పరీక్ష (ఎల్ఎల్ఆర్) గట్టెక్కుతామో, లేదోననే సందేహం ఇప్పుడు పెద్ద ఎత్తున వ్యక్తమవుతుంది. తొలి యత్నంలో 50 శాతం మంది ఫెయిల్! : వాహన చోదకులకు అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్‌లో ముందుగా జారీ చేసే ఎల్ఎల్ఆర్ సాధించడం అనేక మందికి ఒక పెద్ద సవాలుగా నిలుస్తోంది. ఈ లైసెన్స్ కోసం పది నిమిషాల వ్యవధిలో నిర్వహించే పరీక్షలో 20 ప్రశ్నలకు 12 సరైన సమాధానాలు తప్పకుండా ఇవ్వాలి. లేకుంటే ఫెయిలైనట్లుగానే భావిస్తారు. ప్రతి 100 మందిలో 50 మంది తొలిసారి ఫెయిల్? అవ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆర్టీవో పరీక్ష యాప్ ద్వారా : గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఆర్టీవో పరీక్ష యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్ ఓపెన్? చేయగానే క్వశ్చన్ బ్యాంక్, ప్రాక్టీస్, ఎగ్జామ్, సెట్టింగ్స్ హెల్ప్ ఆప్షన్లు స్క్రీన్? పైన కనిపిస్తాయి. క్వశ్చన్ బ్యాంక్ ఎంచుకోగానే 318 ప్రశ్నలు, జవాబులు కనిపిస్తాయి. పక్కనే ట్రాఫిక్ సిగ్నల్? కాలమ్ ఉంటుంది. దానిపై క్లిక్ చేస్తే ట్రాఫిక్ సైన్లు, వాటిని ఏమని పిలుస్తారో వెంటనే తెలుస్తుంది. ప్రాక్టీస్? లోకి వెళ్తే ఒక్కో ప్రశ్న, నాలుగు జవాబులు వస్తాయి. ఒక్కో ప్రశ్నకు సమాధానం క్లిక్ చేస్తూ వెళ్తుంటే మరో ప్రశ్న ప్రత్యక్షమవుతుంది. అనంతరం ఎగ్జామ్ ఎంచుకుంటే ప్రశ్న, నాలుగు సమాధానాలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు సమాధానం ఎంపిక చేసుకున్న తర్వాత అది సరైనదా, కాదా? చెబుతుంది. ప్రతి ప్రశ్నకు 30 సెకన్ల సమయం ఇస్తారు. పది నిమిషాలు ముగియగానే పాసయ్యారో, ఫెయిల్? అయ్యారో అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. ఇక్కడ వచ్చే ప్రశ్నలకు సమాంతరమైనవే మీ సంబంధిత ఆర్టీఏ కార్యాలయంలో పరీక్ష సందర్భంగా అడిగే అవకాశముంది. అక్కడ తడబడకుండా పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించి లైసెన్స్‌ను సులభంగా పొందవచ్చు. తెలంగాణ రవాణా శాఖ ఏం చెబుతోందంటే : రోడ్ సేఫ్టీ టెస్ట్‌లో గతంలో జరిగిన రహదారుల ప్రమాదా లను, డ్రైవింగ్‌లో చేసే పొరపాట్లను వీడియోల రూపంలో రవాణా శాఖ చూపించి అలర్ట్? చేస్తుంది. రోడ్డుపైకి వాహనంతో ఎలా వెళ్లాలి? మిర్రర్ ఎలా సెట్ చేసుకోవాలి? ముందు వెళుతున్న వాహనాలను ఎలా ఓవర్ టేక్ చేయాలి? తదితర అంశాలపై రోడ్? సేఫ్టీ టెస్ట్? అవగాహన కల్పిస్తారు. ప్రమాదాలు ఎలా జరిగాయి? ఎవరి తప్పిదం ఉంది? బాధితులకు జరిగే నష్టం ఆయా కుటుంబాలపై ప్రభావం ఎలా ఉంటుంది? వంటి విషయాలను ప్రత్యక్ష ఉదాహరణలతో కళ్లకు కట్టినట్లు చూపిస్తారు. కొత్తగా డ్రైవింగ్ నేర్చుకునే వారు అలాంటి తప్పులేమీ చేయకుండా ఈ నూతన విధానం ఉపకరిస్తుందని రవాణా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి మాడ్యూల్ ?(మొత్తం ఆరు)కు చిన్న పరీక్ష కూడా ఉంటుంది అని చెబుతున్నారు. ఈ పరీక్షలు కఠినంగా ఏ అవగాహన ఉంటే సులభంగానే పాస్ అవుతారని రవాణా శాఖ చెబుతోంది. ఇలా చేస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం : లక్షల మంది డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటున్నా ప్రమాదాలు మాత్రం పెరిగిపోతూనే ఉన్నాయి. అందుకే సమూల మార్పులతో సరికొత్త డ్రైవింగ్ లైసెన్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు మార్చి నెలలోనే నిర్ణయించారు. నూతన విధానంలో డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కఠినంగా ఉండదని, అయితే రోడ్డు ప్రమాదాలను వీలైనంత తగ్గించే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



# ఎప్‌సెట్ ఫస్ట్ ర్యాంకర్ కలను నిజం చేసిన మెగాస్టార్!



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన ఎప్? సెట్ ప్రవేశపరీక్షల్లో ఇంజినీరింగ్ విభాగంలో ఉప్పల్ ప్రాంతానికి చెందిన ఎం. రుషి మొదటి ర్యాంకును సాధించిన విషయం తెలిసిందే. ఎప్? సెట్? లో టాప్? ర్యాంకు సాధిస్తే ప్రముఖ నటుడు మెగాస్టార్ చిరంజీవిని కలుద్దామని ఆమె తండ్రి రుషికి మాటిచ్చాడు. అనుకున్నట్లు గానే రుషి తన కుటుంబంతో సహా చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిశారు. మెగాస్టార్ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె ఉన్నత చదువులు, జీవిత లక్ష్యం గురించి తెలుసుకున్నారు. భవిష్యత్? లో రుషి మరిన్ని విజయాలను సాధించాలని, మంచి భవిష్యత్‌ను పొందాలని చిరంజీవి ఆకాంక్షించారు. అనంతరం ఆమెను ఘనంగా చరిత్రలో తొలిసారి : తెలంగాణ ఎప్‌సెట్-2026 ఇంజినీరింగ్ విభాగంలో తొలిసారిగా అమ్మాయి మొదటి ర్యాంకు సాధించి రికార్డు సృష్టించింది. మేడ్చల్ జిల్లా ఉప్పల్ ప్రాంతానికి చెందిన మల్లాడి రుషి అనే విద్యార్థిని 160కి 156.63 మార్కులు సాధించి ఒకటో ర్యాంకు కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఇంజినీరింగ్ విభాగంలో అమ్మాయి తొలి ర్యాంకు సాధించడమనేది ఇదే తొలిసారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్? రాష్ట్రంలోనూ ఆనాటి ఎంసెట్‌లో అమ్మాయిలకు ఫస్ట్? ర్యాంకు దక్కిన సందర్భం లేదని ఎప్‌సెట్ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో గతంలో వైద్య విభాగం, ఇప్పుడు అగ్రికల్చర్-ఫార్మసీలో మాత్రం ఎక్కువ సార్లు అమ్మాయిలు ప్రథమ ర్యాంకును దక్కించుకున్నట్లుగా చెప్పారు.' 'మొదటి ర్యాంకు సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. పరీక్షలకు సుమారు 16 నుంచి 18 గంటలు సిద్ధమయ్యా. నా ఈ ప్రిపరేషన్ ప్రయాణంలో మా లెక్చరర్స్? ఎంతగానో సహకరించి ప్రోత్సహించారు. భవిష్యత్? లో బీటెక్‌తో పాటు యూపీఎస్సీ సివిల్స్? రాసి ఐఏఎస్? -మీ లక్ష్యం ఒక్కటి మాత్రమే గుర్తుండాలి. సోషల్ మీడియా, ఫోన్లకు దూరంగా ఉండాలి" - ఎం. రుషి, ఎప్? సెట్ ఇంజినీరింగ్ టాపర్‌కేటీఆర్ అభినందన : ఎప్‌సెట్‌లో రాష్ట్ర స్థాయి తొలి ర్యాంక్ సాధించిన మల్లాడి రుషిని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం అభినందించారు. ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 156.63 మార్కులతో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంక్ సాధించిన చిలుక నగర్ డివిజన్‌కు చెందిన ప్రతిభావంతురాలు మల్లాడి రుషిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కేటీఆర్ నివాసానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థినికి అభినందనలు తెలియజేసిన కేటీఆర్, రుషికి లక్ష రూపాయల చెక్కు అందించారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి చదివి రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించడం ఎంతో గొప్ప విషయమని కోసం పట్టుదలతో ముందుకు సాగితే ఎలాంటి విజయాన్నైనా అందుకోవచ్చని రుషి నిరూపించిందని తెలిపారు. మల్లాడి రుషి సాధించిన ఘన విజయంపై సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు విదేశీ భాషలను కూడా నేర్చుకోవాలి





జహీరాబాద్, జహీరాబాద్‌లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ. 5 కోట్లు మంజూరు చేయనున్నట్లు పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా నిర్వహిం చిన పర్యాటక వారోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి ప్రారంభించారు. వీటితోపాటు నిథమ్ (విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ, ఎంబీఏ కోర్సుల అడ్మిషన్లను లాంఛనంగా ప్రారంభించడంతోపా టు, పర్యాటక శాఖ రూపొందించిన 'టూరిస్ట్ గైడ్'పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎంను పునః ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నా రు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. డ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

# ఘోరం.. మద్యం సీసాతో కొట్టి స్నేహితుడి దారుణ హత్య



సికింద్రాబాద్, మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య జరిగింది. మద్యం మత్తులో తలెత్తిన చిన్నపాటి వివాదం ఒకరి ప్రాణం తీసే వరకు వెళ్లింది. తనతో పాటే కూర్చొని మద్యం సేవించిన స్నేహితుడినే ఓ వ్యక్తి దారుణంగా హతమార్చాడు. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌లోని ఎన్.టి.పి.సి (చీూజ) భవనంలోని ఐదవ అంతస్తులో ఈ ఘటన చోటుచేసుకుంది. నిన్న రాత్రి నర్సింహులు అనే వ్యక్తి, అతని స్నేహితుడు కలిసి అక్కడే మద్యం సేవించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఒక విషయంలో తీవ్రమైన గొడవ మొదలైంది. మద్యం మత్తులో ఉన్న స్నేహితుడు అక్కడే ఉన్న మద్య స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న మోండా మార్కెట్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# సుప్రీం చెప్పినా పట్టింపేది వీధి కుక్కల తరలింపుపై చర్యలేవి



హైదరాబాద్: విశ్వాసానికి ప్రతిరూపంగా శునకాలను వర్ణిస్తాం. అయితే రాజధాని నగరంలోని అనేక ప్రాంతాల్లో అవే శునకాలు చిన్నారులపై దాడులకు దిగుతున్నాయి. ఎప్పటికప్పుడు కేసులు నమోదవుతున్నా అధికారుల్లో మాత్రం ఎలాంటి స్పందన లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించడంతో మరోసారి చర్చనీయాంశంగా మారింది. వీధి కుక్కల వ్యవహారంలో వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించాలనే విషయాన్ని 2025 నవంబర్? 7న సుప్రీంకోర్టు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఆదేశాల్లో ఎలాంటి మార్పు లేదంటూ మంగళవారం అత్యున్నత న్యాయస్థానం మరోసారి ఉద్ఘాటించింది. అయితే హైదరాబాద్ లో మాత్రం సుప్రీం వెల్లడించిన ఆదేశాలు అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ఈ తీర్పు వెలువడినప్పటి నుంచి నేటి వరకు సుమారు వెయ్యికి పైగా కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. కుక్కకాటుకు గురవుతున్న చిన్నారులు, వృద్ధులు : ప్రజల ప్రాణాల కన్నా ఇంకేదీ ముఖ్యం కాదని, ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు కుక్కకాటు కారణంగా ప్రాణాలు విడుస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే గ్రేటర్? హైదరాబాద్?, సైబరాబాద్?, మల్కాజిగిరి కమిషనర్లు ఈ సంగతిని గాలికొదిలేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆస్పత్రులు, పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, బస్టాండ్లు, ప్రధాన రహదారులు ఇతరత్రా రద్దీ ప్రాంతాల్లో కుక్కల సంచారం ఉండకూడదు. ఒకవేళ ఇలాంటి ప్రాంతాల్లో కనిపిస్తే వాటిని పట్టి ప్రత్యేక షెల్టర్? హోమ్? లకు తరలించాలి. రేబిస్? సోకిన కుక్కలు, అతిగా మొరుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతూ, వారిపై దాడులు చేసే పరిపాలనాధికారులదే బాధ్యత : ఈ ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత పరిపాలనా అధికారుల చేతిలో ఉంటుంది. అయితే రాజధాని నగరంలోని మూడు కార్పొరేషన్లు సుప్రీం ఆదేశాలను అమలు చేయకపోతే వారిపై కోర్టు ధిక్కరణ కేసులు నమోదవుతాయి. సుప్రీం ఆదేశాలను హైకోర్టు అమలు చేయాల్సి ఉంటుందని పశు వైద్యాధికారులు చెబుతున్నా, ఏదైనా దుర్ఘటనలు చోటు చేసుకుంటే వాటిని సుమోటోగా తీసుకుని విచారణ చేస్తాయని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రెండు ప్రాంతాల్లో సుమారు 1000 శునకాలకు ఆశ్రయం కల్పించే కేంద్రాలను నిర్మించినట్లు తెలుస్తోంది. వాటి నిర్వహణకు సుమారు రూ. 4 కోట్లతో టెండర్లు పిలిచారు. నగరంలో కదలికేది? : హైదరాబాద్? నగరానికి నలువైపులా 6 జంతు సంరక్షణ కేంద్రాల నిర్మాణానికి భూములను ఎంపిక చేయాలని ఏడాదిన్నర కిందట అప్పటి కమిషనర్? ఇలంబర్తి ఆదేశాలిచ్చారు. అయితే ఆయన బదిలీ కావడంతోనే ఈ ప్రాజెక్టుపై అధికారులు చేతులెత్తేశారు. సుప్రీంకోర్టు 100 నుంచి 200 వరకు శునకాలను పట్టుకుని హడావిడి చేశారు. అయితే దీనిని అమలు చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు అవసరమవుతాయని, ప్రభుత్వం చొరవ తీసుకుంటేనే ఇది సాధ్యమవుతుందని ఓ ఉన్నతాధికారి అన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై రఘురామ ఫైర్



**పశ్చిమగోదావరి జిల్లా, మే 20 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు. పాస్టర్ అభినయ్ దర్శన్‌పై విమర్శలు..పాస్టర్ అభినయ్ దర్శన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ (ఞుతీవశ్రీశ్రీఞు ఎఱయిఞఎ ౬ాతీఞుయిఞు) దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు. సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు..'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. గుడి నిర్మాణం పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని, చేయడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఇవాళ కాకపోతే రేపు పాస్టర్ ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అవుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో తామే గెలుస్తామని.. నిజాలు బయటకు రావడం ఖాయమని రఘురామకృష్ణరాజు ధీమా వ్యక్తం చేశారు.

# దేశానికే ఆదర్శంగా 'ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్' - సరికొత్త యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిన మంత్రి లోకేశ్

**అమరావతి :** దేశానికే ఆదర్శంగా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సరికొత్త యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సొంత బిడ్డల్లా భావించి, నూరు శాతం ఎన్‌రోల్‌మెంట్ సాధనపై అధికారులు, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో దృష్టి సారించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన పబ్లిక్ స్కూల్ విద్యా విధానాన్ని తీసుకురావడానికి క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా విద్యాశాఖలో భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. సాంకేతికతతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో మంత్రి నారా లోకేశ్ డీఈవోలు, ఈపీసీలతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీలో అంతర్జాతీయ స్థాయి అత్యుత్తమ బోధనా పద్ధతులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేశ్ ప్రకటించారు. ఇందులో భాగంగానే మన ఉపాధ్యాయులను విదేశాలకు పంపి, అక్కడ అధ్యయనం చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తామని వెల్లడించారు. ఓపెన్ మార్కెట్‌తో పోటీపడేలా విద్యావ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. గతంలో విద్యాశాఖలో కనీస డేటా బేస్, విజిబిలిటీ లేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఈ లోపాన్ని సవరిస్తూ, పక్కా సమాచారంతో కూడిన డ్యాష్ బోర్డును సిద్ధం చేశామని దీని ఆధారంగానే డీఈవోలు, ఏపీసీలు భవిష్యత్ కార్యాచరణను అమలు చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఈ డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను



ప్రజలకు కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. దేశానికే ఆదర్శంగా 'ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్' ప్రతి స్కూల్లో 10 శాతం అడ్మిషన్లు పెరగాలి : రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది వరకు ఉన్న డ్రాపౌట్స్, స్కూళ్లలో ఎన్నడూ నమోదుకాని (నెవర్ ఎన్‌రోల్డ్) పిల్లలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. ఏ ఒక్క బిడ్డ కూడా పొలం పనులకు వెళ్లకుండా, పాఠశాల ముంగిట ఉండేలా ప్రాపర్ ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు చేయాలని, ప్రతి స్కూల్లో కనీసం 10 శాతం అడ్మిషన్లు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (+ఖీూచీ)ని విద్యాశాఖలో ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. 9వ తరగతి విద్యార్థులకు క్లిక్కర్ టెక్నాలజీ, క్రోమ్ బుక్స్ అందించబోతున్నామని వెల్లడించారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుల కోసం త్వరలోనే పాల్ (౯ూూ), ఏఐ బేస్డ్ లెర్నింగ్, ఏఐ ట్యూటర్ వంటి అధునాతన సాంకేతికతలను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా 'స్టార్ రేటింగ్' విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రతి పాఠశాలకు లీక్ ప్రూఫ్ బిల్డింగ్, తాగునీరు, టాయిలెట్లు, బెంచీలు కచ్చితంగా ఉండాలని, ఇందుకోసం దాలభ్యత ఆధారంగా 'స్టార్ రేటింగ్' విధానాన్ని తల సహకారం కూడా తీసుకోవాలన్నారు. కడప మోడల్ తరహాలోనే రాబోయే రెండేళ్లలో రాష్ట్రమంతటా 'స్మార్ట్ కిచెన్' వ్యవస్థను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు స్కూలును ఇంటర్నేషనల్ స్కూల్‌గా తీర్చిదిద్దడం వల్ల అక్కడ 'నో అడ్మిషన్' బోర్డు పెట్టే పరిస్థితికి చేరుకున్నామని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. అమెరికా కాన్సెప్ట్ తరహాలో ప్రతి జిల్లాలో ఒక పాఠశాలను మోడల్ స్కూల్‌గా మార్చాలని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచాలని అధికారులను కోరారు. ప్రతి శనివారం విద్యార్థులకు నైతిక విలువలు : ఉపాధ్యాయులు కేవలం బోధనపైనే దృష్టి పెట్టేలా, పరిపాలనా బాధ్యతలను అధికారులు చూసుకునేలా సంస్కరణలు తెచ్చామన్నారు. 'లీప్ యాప్' ద్వారా పారదర్శకమైన పనితీరును పర్యవేక్షిస్తామన్నారు. సాంకేతికతతో పాటు సమాజంలో మార్పు కోసం చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి శనివారం విద్యార్థులకు నైతిక విలువలు, జెండర్ సెన్సిటివిటీ బోధిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల డీఈవోలతో మంత్రి క్షేత్రస్థాయి సమీక్ష జరిపారు. విశాఖ జిల్లాలో అత్యధికంగా 12 శాతం డ్రాపౌట్స్ ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అర్బన్ అడ్మిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆర్ జేడీ, డీఈవోలను ఆదేశించారు. కృష్ణా జిల్లాలోని పెనమలూరు, గుడివాడ, మచిలీపట్నంలో ఉపాధ్యాయ ఎన్‌రోల్‌మెంట్ తక్కువగా ఉన్న ప్రాంతాలపై నిఘా పెట్టాలన్నారు. రాష్ట్రంలో పదో తరగతి ఫలితాల సాధనలో శ్రీకాకుళం 14వ స్థానం నుంచి 5వ స్థానానికి చేరడం, గుంటూరు, కడప, తిరుపతి జిల్లాల్లో విద్యార్థులు భారీగా మార్కులు సాధించడంపై మంత్రి అభినందనలు తెలిపారు. హెచ్‌ఆర్‌డీ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో విద్యాశాఖలో ఊహించని సంస్కరణలు వచ్చాయని, ఇప్పుడు ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తూ (కన్సాలిడేషన్) నిర్దేశిత లక్ష్యాలను నిర్విరామంగా చేరుకుంటామని స్పష్టం చేశారు.

# తిరుమలలో పెరిగిన రద్దీ - శ్రీవారి దర్శనానికి 3 కి.మీ. మేర బారులు తీరిన భక్తులు

**తిరుపతి :** వేసవి సెలవుల నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లు నిండిపోయి క్యూలైన్ గోగర్భం డ్యాం వరకు సాగింది. దాదాపు 3 కిలోమీటర్ల మేర భక్తులు బారులు తీరారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు భక్తులకు వేగంగా దర్శనం కల్పిస్తున్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. రద్దీ భారీగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్‌లు పూర్తి గా నిండిపోయి రింగ్? రోడ్‌లోని గోగర్భం డ్యాం వరకు భక్తులు వేచి ఉన్నారు. దాదాపు 3 కిలోమీటర్ల మేర క్యూలైన్‌లో బారులు తీరారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పర్యవేక్షణ: ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ఆలయ పరిసరాల్లో



నెలకొన్న పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శ్రీవారి దర్శనం వేగంగా చేయిస్తున్నారు. క్యూలైన్‌లో భక్తులకు తాగు నీరు, పాలు, అన్నప్రసాదాలను శ్రీవారి సేవకుల సాయంతో నిరంతరాయంగా అందిస్తున్నారు. ప్రముఖుల శ్రీవారి దర్శనం: మంగళవారం శ్రీవారిని మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయ కున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయానికి చేరుకున్న నిప్పుల కుంపటిలా రాష్ట్రం - పిడుగురాళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

భానుడి భగభగలతో రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారుతోంది. ఈ రోజు(బుధవారం) ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నిన్న(మంగకాపాడేందుకు వైద్య ఆరోగ్య శసురేష్ కుమార్ స్పష్టం చేశారు. పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయిం చారు. తెల్లవారుజామున తోమాలసే వలో, ఉదయం వీఐపీ బ్రేక్‌లో కర్ణాటక ఉపము ఖ్యమంత్రి డీకే శివకుమార్, వీఐపీ బ్రేక్‌లో రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, ఒంగోలు ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు శ్రీవారిని దర్శిం చుకున్నారు. అలిపిరి మెట్ల మార్గంలో భారీ కొండచిలువ: మొండచిలువను భక్తులు గుర్తించి సమాచారం ఇవ్వగా, వెంటనే అక్కడికి చేరుకున్న టీటీడీ అటవీ ఉద్యోగి భాస్కర్‌నాయుడు దాన్ని చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం అవ్వాచారి కోనలో సురక్షితంగా విడిచిపెట్టారు.

# కుప్పంలో తాటి ముంజలు ఆస్వాదించిన సీఎం దంపతులు



**చిత్తూరు, మే 20 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి గ్రామీణ జీవనశైలికి, సామాన్య ప్రజలకు తాము ఎంత దగ్గరో నిరూపించే ఒక అరుదైన క్షణాన్ని పంచుకున్నారు. ఈరోజు (బుధవారం) సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ఒక పేద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలను అక్కడున్న స్థానికులు ఎంతో ప్రశంసించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది

**అమరావతి, మే 20 :** ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. (బుధవారం) ఏపీ ఎన్ఆర్టీ భవన్‌లో మంత్రి కొండపల్లితో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సలహా కమిటీ సమావేశమైంది. ఏపీలో అమలవుతున్న ఉత్తమ ఎన్నారై పద్ధతులు, సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం ఏపీలో తెలంగాణ కమిటీ పర్యటిస్తోంది. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమంపై ఏపీలో అమలవుతున్న పద్ధతులపై తెలంగాణ కమిటీ అధ్యయనం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రవాసాంధ్రులకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అత్యవసర సహాయక చర్యలను తెలంగాణ బృందం పరిశీలించింది. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికుల సమస్యలు, నకిలీ ఏజెంట్లపై ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ తీసుకుంటున్న చట్టపరమైన



చర్యలపై చర్చించారు. గల్ఫ్ వలసదారుల భద్రత, బీమా సౌకర్యాలు, స్వదేశానికి తిరిగి వచ్చిన వారి కోసం అమలు చేస్తున్న పునరావాస పథకాలపై అధికారులను అడిగి తెలంగాణ సభ్యులు తెలుసుకున్నారు. ఎన్నారై ఇవ్వనున్నారు. మంత్రి కొండపల్లితో జరిపిన చర్చల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బీఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, ?రూరల్ ఎమ్మెల్యే రేకుల భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

**పిడుగురాళ్ల:** భానుడి భగభగలతో రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారుతోంది. బుధవారం) ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నిన్న(మంగళవారం) పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరులో 44.9, కృష్ణా జిల్లా కంకిపాడులో 44.5 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 23 జిల్లాల్లోని 233 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలానే ఈ రోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. రాష్ట్ర



ప్రభుత్వం అప్రమత్తం: రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాబోయే 7 రోజుల పాటు అన్ని పట్టణ స్థానిక సంస్థలు అత్యవసర వాతావరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది. పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఈ మేరకు మున్సిపల్ కమిషనర్లకు మార్గదర్శకాలు జారీ చేశారు. ముఖ్యంగా మధ్య, ఉత్తర కోస్తా జిల్లాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 26 వరకు వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎండల బారిన పడే ప్రమాదం ఉన్న ప్రజలను రక్షించడానికి, పౌర సేవలకు అంతరాయం కలగకుండా చూడడానికి వడదెబ్బ మరణాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మైకులు, సోషల్ మీడియా, వార్డు సచివాలయాలు, మున్సిపల్ వాహనాలు, మీడియా, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డుల ద్వారా వడగాల్పుల హెచ్చరికలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తాగునీటి కియోస్క్‌లు, నీడ ఏర్పాట్లు: బస్టాండ్లు, మార్కెట్లు, కార్మికులు కూడే ప్రాంతాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, అన్నక్యాంటీన్లు ఇతర బహిరంగ ప్రదేశాలలో తాగునీటి సదుపాయాలు కల్పించాలన్నారు. ఇందుకోసం తాత్కాలిక వాటర్ కియోస్క్‌లు, అవసరమైన చోట చల్లని నీడ ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసే శ్రామికులు, వీధి వ్యాపారులు, నిరాశ్రయులు, వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుంటూ వార్డు స్థాయి పర్యవేక్షణ బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉండే మధ్యాహ్నం వేళల్లో మున్సిపాలిటీకి సంబంధించిన బహిరంగ పనులను క్రమబద్ధీకరించాలని, పారిశుద్ధ్య సేవలు, తాగునీటి సరఫరా, నీటి నాణ్యత పరిశీలన నిరంతరం కొనసాగేలా చూడాలన్నారు. అత్యవసర సేవలు, ఫిర్యాదుల స్వీకరణ కోసం కంట్రోల్ రూమ్‌లను నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. పరిస్థితి తీవ్రతను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్లు అంతా క్షేత్రస్థాయి ఏర్పాట్లను ప్రతిరోజూ స్వయంగా పర్యవేక్షించాలని ఎస్. సురేష్ కుమార్ స్పష్టం చేశారు.

# దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాం: మంత్రి కందుల దుర్గేశ్

**అమరావతి, మే 20 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని ప్రధాని కోరారని పేర్కొన్నారు. (బుధవారం) ఏపీ సచివాలయం వేదికగా మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయటదేశాలకు వేళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు.



దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చుయిపోతుదని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు. ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. మహారాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు. ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉంది..బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రచ్చర్ డెవలప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎస్ఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. త్రీ డేస్ ఇన్

# వైద్య విద్యార్థుల మాస్ కాపీయింగ్.




**అమరావతి:** విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో వైద్య విద్యార్థుల మాస్ కాపీయింగ్ ఘటనపై తుది నివేదికను కమిటీ సిద్ధం చేసింది. వైద్య విద్య వార్షిక పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడిన 21 మంది విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సిఫార్సు చేసింది. నివేదికను పరిశీలించిన అనంతరం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ చర్యలు తీసుకోనున్నారు. ఏప్రిల్ 2 నుంచి యూజీ మెడికల్, పీజీ మెడికల్, ఆయుష్, డెంటల్ వార్షిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కాపీ కొడుతూ పట్టుబడ్డారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు,ు. అయితే, పరీక్షల నేపథ్యంలో 28 మెడికల్, 9 డెంటల్, 7 ఆయుష్ కళాశాలల్లో 540 కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. వాటిని విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు.

TGTEL/25/A3750 ... నిజమే ... https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దు- అది ప్రజాతీర్పునకు వ్యతిరేకం- టీవీకేకు సీపీఐ(ఎం) హెచ్చరిక



తమిళనాట విజయ్ నేతృత్వంలోని టీవీకే సర్కార్‌కు ఆదిలోనే తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. టీవీకే సర్కార్ ఒకవేళ ఏఐఏడీఎంకే మద్దతు స్వీకరించినా లేదా ఆ పార్టీని మంత్రివర్గంలో చేర్చుకున్నా, తాము వెలుపల నుంచి ఇస్తున్న మద్దతును పునఃసమీక్షించుకోవాల్సి ఉంటుందని సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం హెచ్చరించారు. మంగళవారం తిరువారూర్ జిల్లా తిరుతురైపూండిలో విలేకరులతో మాట్లాడిన షణ్ముగం, రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వాన్ని కాపాడటానికి మాత్రమే విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చామని తెలిపారు. గవర్నర్ పాలన పేరుతో దొడ్డిదారి గుండా బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికే తాము టీవీకేకు అండగా నిలిచామని పేర్కొన్నారు. "108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకేకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు ఉంది. అందుకే బీజేపీ ప్రభుత్వం గవర్నర్ పాలన పేరుతో ఇక్కడ దొడ్డిదారిన పాలన చేయకూడదని మేము భావించాం. తమిళనాట మళ్లీ ఎన్నికలు జరగకూడదనే ఉద్దేశంతోనే మేము విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చాం" అని అన్నారు."తమిళనాడులో ప్రత్యామ్నాయ పరిపాలన అందిస్తామనే వాగ్దానంతో విజయ్ అధికారంలోకి వచ్చారు. కాబట్టి ఆల్? ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏఐఏడీఎంకే)ను ప్రభుత్వంలో భాగం చేయడం సరికాదు. ప్రజలు ఏఐఏడీఎంకే, డీఎంకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా టీవీకేకు ఓటు వేశారు. అలాంటి పార్టీల మద్దతును ఇప్పుడు టీవీకే స్వీకరించడం లేదా వారిని మంత్రివర్గంలో చేర్చుకోవడం అనేది ప్రజా తీర్పునకు, వారి ఆశయానికి పూర్తిగా వ్యతిరేకం."- పి.షణ్ముగం, సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిఅయితే అధికార పార్టీ ఆ దిశగా అడుగులు వేయదని తాము ఆశిస్తున్నట్లు పి.షణ్ముగం పేర్కొన్నారు. కానీ ఒక వేళ ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవాలనే నిర్ణయమే తీసుకుంటే, తాము ఇస్తున్న మద్దతును సమీక్షించుకోవడానికి వామపక్ష పార్టీలు సిద్ధంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇక ఏఐఏడీఎంకే అంతర్గత పరిణామాలపై స్పందిస్తూ, ఆ పార్టీలో వర్గ పోరాటాలు కొత్తేమీ కాదని అన్నారు. వాటిని ప్రజల సంక్షేమంతో సంబంధం లేని అంతర్గత విషయాలుగా షణ్ముగం అభివర్ణించారు.ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగంగా సీపీఐ(ఎం), సీపీఎంలు పోటీ చేసి, చెరో రెండేసి స్థానాలను గెలుచుకున్నాయి. మరోవైపు విజయ్ టీవీకే పార్టీ 108 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి, అతిపెద్ద పార్టీగా నిలిచింది. రీతిలో? స్పందించారు. "మేము టీవీకే అయితే మ్యాజిక్ ఫిగర్?కు 10 స్థానాల దూరంలో నిలిచిపోయారు. దీనితో అక్కడ గవర్నర్ పాలన గానీ, మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు గానీ ఉన్నాయనే వార్తలు వచ్చాయి. మరోవైపు డీఎంకే, ఏఐఏడీఎంకేలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే రూమర్స్ కూడా వచ్చాయి. అయితే డీఎంకే కూటమి నుంచి అనూహ్యంగా కాంగ్రెస్ బయటకు వచ్చి విజయ్?కు మద్దతు ఇచ్చింది. తర్వాత సీపీఐ(ఎం), వీకేసీ, ఐయూఎంఎల్ తదితర పార్టీలు ఆయను మద్దతు ప్రకటించాయి. దీనితో విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇక ఫ్లోర్ టెస్ట్ సమయానికి ఏఐఏడీఎంకే నుంచి గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు కూడా విజయ్‌కు సపోర్ట్ చేయడం గమనార్హం.వీసీకే, ఐయూఎంఎల్?కు ఆహ్వానంమరోవైపు రాష్ట్రమంత్రివర్గంలో చేరాలని తమిళనాడు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి అధవ్? అర్జున బుధవారం వీసీకే, ఐయూఎంఎల్? పార్టీలకు ఆహ్వానం పలికారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే లక్ష్యంతో డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు పరస్పరం చేతులు కలిపి, టీవీకే సర్కార్ ఏర్పడకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి విజయ్? తన మంత్రివర్గం ఒకే కుటుంబంలా పనిచేయాలని ఆశిస్తున్నారని, వామపక్ష పార్టీలను కూడా తన మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని అధవ్ అర్జున పరోక్షంగా సూచించారు.

మంత్రివర్గంలో చేరికపై ఆలోచిస్తాం!మరోవైపు రాష్ట్ర మంత్రి వర్గంలో చేరాలంటూ టీవీకే నేత అధవ్? అర్జున ఇచ్చిన ఆహ్వానంపై, వీసీకే అధ్యక్షుడు థోల్? తిరుమావలవన్ తనదైన రీతిలో? స్పందించారు. "మేము టీవీకే ఆహ్వానాన్ని గౌరవిస్తున్నాం. మేము ప్రస్తుతం డీఎంకే కూటమిలోనే ఉన్నాం. అయితే మా పార్టీ ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగినప్పుడు, చాలా మంది మంత్రివర్గంలో భాగం కావాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మేము పార్టీ కార్యకర్తలతో కూడా చర్చించి, మా నిర్ణయాన్ని ప్రకటిస్తాం" అని అన్నారు.

# పెరగనున్న సుప్రీం కోర్టు జడ్జిల సంఖ్య



**న్యూ ఢిల్లీ :** భారతీయ న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. దీనికి అనుగుణంగా సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచుకునేందుకు భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీ ంకోర్టు (జడ్జీల సంఖ్య) సవరణ చట్టం--202 6కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపా రు. దీని ప్రకారం.. ప్రస్తుతం ఉన్న 34 మంది సుప్రీం జడ్జీల సంఖ్య ఇకపై 38కి పెరగను ంది.ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి ఆర్జున్ రామ్ మేఘవాల్ ఆదివారం వెల్లడిం చారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ ప్రతిపా దనను ఆమోదిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకు న్నట్లు అర్జున్ రామ్ తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచాలంటూ పార్లమెంట్ రూపొందించిన తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచాలంటూ పార్లమెంట్ రూపొందించిన సవరణ చట్టానికి ఈ నెల 5న మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో ఆమోద ముద్ర వేశారు. అనంతరం రాష్ట్రపతికి పంపగా ఆమె ఆమోదించారు. జడ్జీల సంఖ్య పెంపు నిర్ణయంపై లాయర్లు, ఇతర జడ్జీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టులో కేసులు పేరుకుపోతున్న నేపథ్యంలో జడ్జీల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని అభిప్రాయ పడుతున్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ లాయర్ వికాస్ సింగ్ మాట్లాడుతూ.. ఈ డిమాండ్ ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉందని, ఇప్పటికైనా ఈ సంఖ్య పెంచడం మంచిదన్నారు. అలాగే, కేసుల పరిష్కారానికి వీలుగా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని అభిప్రాయ పడుతున్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ లాయర్ వికాస్ సింగ్ మాట్లాడుతూ.. ఈ డిమాండ్ ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉందని, ఇప్పటికైనా ఈ సంఖ్య

# మహిళలకు ఉచిత ప్రయాణం, ఉద్యోగులకు పే కమిషన్.. బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు




**పశ్చిమ బెంగాల్ :**
పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై నిర్ణయం తీసుకు ంది. కోల్‌కతాలో సోమవారం సీఎం సువేందు అధికారి ఆధ్వర్యంలో రెండోసారి క్యాబినెట్ భేటీ జరిగింది. జూన్ 1వ తేదీ నుంచి పలు పథకాల అమలు చేయాలని ఈ భేటీలో నిర్ణయించారు. క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు .జూన్ 1వ తేదీ నుంచి 'అన్నపూర్ణ' పథకం అమలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది ( ఈ పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1వ తేదీ నుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తారు. ఇక, ప్రభుత్వ ఉద్యోగుల కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఇక ఆరోగ్య రంగంలో కూడా పెద్ద మార్పులు తీసుకురానున్నారు . కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. పీఎం విశ్వకర్మ, పీఎమ్ ఫసల్ బీమా యోజన, పీఎం శ్రీస్కూల్స్ వంటి కేంద్ర పథకాలను కూడా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలను ఒక్కసారిగా రద్దు చేయబోమని సీఎం సువేందు అధికారి ఈ సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం.

# మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారింది

దేశ రాజ్యాంగంపై నిరంతరాయంగా దాడులు జరుగుతున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రలు సాగుతున్నాయని, దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్ రాయ్‌బరేలీలో జరిగిన బహుజన్ స్వాభిమాన్ సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అనేది కేవలం ఒక సాధారణ పత్రం కాదని, అది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు సజీవ రూపమని తెలిపారు. మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని చెప్పారు. మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారిందని, కానీ అదే మహనీయులు రాసిన రాజ్యాంగంపై, వారు నమ్మిన సిద్ధాంతాలపై దాడులు జరుగుతుంటే మాత్రం అందరూ మౌనంగా ఉంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంపై ప్రధాని మోదీ రోజు దాడి చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం, దేశంలో కుల గణన చేపట్టకపోవడం ఇందులో భాగమేనన్నారు. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి అంబానీ, అదానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని రాహుల? గాంధీ దుయ్యబట్టారు."ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాలకు వెళ్లొద్దు, బంగారం కొనొద్దు, ఎలక్ట్రిక్ వాహనాలు కొనండి అని చెప్తున్నారు. ఆయనే



స్వయంగా వేల కోట్ల రూపాయల విలువైన విమానాల్లో విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది. ఆర్థిక తుపాను రాబోతుంది. మీరే చూడండి. రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి. ఎన్నికలకు ముందు దేశంలో పెట్రోల్, గ్యాస్ కొరత ఏమీ లేదని ప్రధాని చెప్పారు. పెట్రోల్ ధరలు పెరగవన్నారు. ఈరోజు పెట్రోల్ ధరలు పెరుగుతుంటే అంబానీ మాత్రం భారతదేశం నుంచి విదేశాలకు పెట్రోల్‌ను ఎగుమతి చేస్తున్నారు. అంబానీ రష్యా నుంచి పెట్రోల్‌ను కొనుగోలు చేసి విదేశాల్లో విక్రయిస్తున్నారు. ఆ డబ్బుతోనే ప్రధానికి నిధులు సమకూరుస్తున్నారు."--రాహుల్ గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత'అలా చేయకుండా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు' మరోవైపు ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనికి ప్రధాని మోదీ మెలోడి చాక్లెట్లు ఇవ్వడంపైనా రాహుల్? స్పందించారు. ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకోవాల్సిన ఆయన, ఇటలీ ప్రధానితో చాక్లెట్లు తిని వీడియోలు తీశారని ఎద్దేవా చేశారు. అమేఠీలో నిర్వహించిన సభలో మాట్లాడిన ఆయన ఈ మేరకు ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. "మనకు చమురు హార్మూజ్ జలసంధి గుండా వస్తుంది కానీ ఇప్పుడు దానిని మూసివేశారు. అయినా, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు చమురు, గ్యాస్, పెట్రోల్ కొరత లేదని, అంతా బాగానే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. గత రెండు నెలలుగా పార్లమెంటులోనూ, ప్రసంగాల్లోనూ ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని నేను నెలల తరబడి చెబుతూనే ఉన్నాను. దీని వల్ల రైతులు, కార్మికులు, యువత, సోదరీమణులు తీవ్రంగా నష్టపోబోతున్నారు. ఇలా చెబితే బీజేపీ నాయకులు నన్ను ఎగతాళి చేస్తున్నారు. ప్రజలను రక్షించడానికి, వారికి ఆర్థిక రక్షణ కవచం కోసం నరేంద్ర మోదీ గత మూడు నెలలుగా చర్యలు తీసుకోవాల్సింది. కానీ ఆయన అలా చేయలేదు. దానికి బదులుగా ఆయన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు." అని రాహుల్ గాంధీ అన్నారు."ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనిని కలవడానికి వెళ్లే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజలతో ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని చెప్పారు. ప్రజలు పెట్రోల్ తక్కువగా వాడాలని, బంగారం కొనవద్దని, తక్కువ ఖర్చు చేయాలని, విదేశాలకు ప్రయాణించడం మానుకోవాలని అన్నారు. కానీ, కేవలం ఒక్క రోజు తర్వాత మోదీ తన జేబులో చాక్లెట్లు పెట్టుకుని రూ. 3,000-4,000 కోట్ల విలువైన విమానం ఎక్కి ఇటలీకి వెళ్లారు. అక్కడ ప్రధానమంత్రికి మెలోని చాక్లెట్ ఇచ్చారు. ఈ దేశ ప్రజలను ఏ విధంగా అపహాస్యం చేస్తున్నారో ఇప్పుడు చూడండి. పెట్రోల్, గ్యాస్ కొరత ఉంది. వ్యాపారాలు, ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది, రైతులకు ఎరువులు అందడం లేదు, మొత్తం పారిశ్రామిక వ్యవస్థ కుప్పకూలుతుంది. 'పెద్ద నోట్ల రద్దు తర్వాత నల్లధనాన్ని నిర్మూలించకపోతే నన్ను ఉరితీయండి' అని నరేంద్ర మోదీ అన్నారు. మీకు గుర్తుందా? ఆయన చేతులు జోడించి ఏడుస్తూ ఆ మాట అన్నారు. కొవిడ్ సమయంలో విధించారు, కార్మికులు నష్టపోయారు, రైతులు నాశనమయ్యారు. ఇప్పుడు మరోసారి చేతులు జోడించి ఏడ్చే సమయం వస్తోంది." అని రాహుల్ గాంధీ అన్నారు.


# బంగాల్‌లో బుల్డోజర్ యాక్షన్‌పై మమత ఫైర్ - మైనార్టీలు, వీధి వ్యాపారులే బీజేపీ లక్ష్యమంటూ ఆరోపణలు

**బంగాల్:** అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న 'బుల్డోజర్ సంస్కృతి'కి వ్యతిరేకంగా మే 21న భారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ (ఏఐటీసీ) ప్రకటించింది. బీజేపీ ప్రభుత్వం వచ్చాక వీధి వ్యాపారులను బలవంతంగా ఖాళీ చేయించడం, మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేసుకోవడాన్ని నిరసిస్తూ కోల్‌కతా, పరిసర ప్రాంతాల్లో ఈ నిరసనలు నిర్వహించనున్నట్లు పార్టీ తెలిపింది.హౌరా స్టేషన్, శీల్దా స్టేషన్, బాలిగంజ్ సమీప ప్రాంతాల్లో ఈ ఆందోళను చేపట్టనున్నారని టీఎంసీ తెలిపింది. వీధి వ్యాపారుల దుకాణాలను కూల్చివేయడం, చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని పార్టీ పేర్కొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనేలా ఆందోళనలు చేపట్టనున్నారు.'మైనార్టీలను లక్ష్యంగా చేస్తున్నారు'మంగళవారం కాళీఘాట్‌లో జరిగిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేస్తున్నారు. వీధి వ్యాపారుల



దుకాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోంది. రాబోయే రోజుల్లో దిల్లీలో బీజేపీ అధికారాన్ని కోల్పోతుంది' అని వ్యాఖ్యానించారు. టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తన ఇల్లు కూల్చినా, నోటీసులు ఇచ్చినా , వాళ్లు ఏం చేయాలనుకున్నా భయపడనని చెప్పారు. ఎన్నికలలో ఓటమి పాలైనప్పటికీ, బీజేపీకి వ్యతిరేకంగా తమ రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అభిషేక్‌పై కేసు నమోదుఇటీవల అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో అభిషేక్ బెనర్జీపై బిధాన్‌నగర్ నార్త్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. మహేశ్తల, ఆరాంబాఘ్, హరింఘాటా, నందిగ్రామ్ ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అభిషేక్ బెనర్జీ రెచ్చగొచ్చే, బెదిరింపు ప్రసంగాలు చేశారని, అవి హింసను ప్రేరేపించి, ప్రజాశాంతికి భంగం కలిగించగలవని రాజీబ్ సర్కార్ ఫిర్యాదు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై చేసిన వ్యాఖ్యలు కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. 'అభిషేక్ బెనర్జీ ఆఫిషియల్' ఫేస్‌బుక్ ఖాతా సహా పలు సోషల్ మీడియా వేదికల ద్వారా ఆ వ్యాఖ్యలు ప్రచారం అయ్యాయని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహిత, ప్రజాప్రతినిధుల చట్టం 1951లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం బంగాల్?లో జరిగిన హింసాత్మక ఘటనలపై టీఎంసీ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. కోల్‌కతా, హౌరా సహా పలు జిల్లాల్లో టీఎంసీ కార్యాలయాలు, కార్యకర్తలపై దాడులు, అగ్నిప్రమాదాలు, ధ్వంస ఘటనలు జరిగాయని పిటిషన్‌లో పేర్కొంది. బాధితులకు రక్షణ కల్పించడంతో పాటు ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోర్టును కోరింది. మే 14న మమతా బెనర్జీ న్యాయవాది దుస్తుల్లో కలకత్తా హైకోర్టుకు హాజరయ్యారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హెచ్?సీ సుజోయ్? పాల్ ఎదుట పిటిషన్‌కు సంబంధించిన విచారణలో పాల్గొన్నారు. ఇక ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన ఘర్షణలు, విధ్వంస ఘటనలపై బీజేపీ, టీఎంసీ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. పలువురు పార్టీ కార్యకర్తలు హత్యకు గురయ్యారని టీఎంసీ నాయకులు ఆరోపించగా, ఈ హింసాకాండపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు.

# యూపీలో బుల్డోజర్ యాక్షన్... 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత షురూ



**లఖ్‌నవూ:** ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో అక్రమ కట్టడాల కూల్చివేతకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మరోసారి 'బుల్డోజర్ యాక్షన్'కు దిగింది. జిల్లా మెజిస్ట్రేట్ (ఐవీ) కార్యాలయం వెలుపల 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత పనులు అదివారంనాడు ప్రారంభం కావడంతో ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాత హైకోర్టు కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు, రిజిస్ట్రీ కార్యాలయం, డీఎం కార్యాల యం సమీపంలోని అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు. ఛాంబర్ల అక్రమ నిర్మాణాలపై ప్రజాప్రయోజ నాల వ్యాజ్యం దాఖలు కావడంతో వాటి కూల్చివేతకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అక్రమ కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ గుర్తించి వాటిపై గత మంగళవారంనాడు నోటీసులు అంటించింది. మే 16వ తేదీలోగా ఆక్రమణదా రులు ఆ కట్టడాలను తొలగించాలని ఆదేశిం చింది.లాయర్ల నిరసన.. స్వల్పంగా లాఠీచార్జిస్వాస్థ్య భవన్ క్రాసింగ్ వద్ద కూల్చివేత డ్రైవ్ ప్రారంభం కావడంతో లాయర్లు నిరసనకు దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ బుల్డోజర్లను అడ్డుకుని బైఠాయించారు. అఖండ రామాయణ పఠనం సాగించారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అనంతరం కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. నిరసనల్లో బ్రాహ్మణులపై పోలీసులు లాఠీలు -సంఖ్యలో మాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో రిజిస్ట్రీ ఆక్రమించి లాయర్లు ఛాంబర్లు నిర్మించినట్టు ఆరోపణలున్నాయి. అయితే నోటీసుల తర్వాత చాలామంది లాయర్లు తమ ఛాంబర్లను స్వచ్ఛందంగా తొలగించారు. కాగా, హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టామని, తమకు సహకరించాల్సిందిగా లాయర్లను కోరామని, తగినంత పోలీసు బలగాలను మోహరించామని డీసీపీ (వెస్ట్) కమలేష్ దీక్షిత్ తెలిపారు.

# వైశాఖంలో అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం? ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!



తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**అభిషేక ప్రియుడు**

శివుడు అభిషేక ప్రియుడు కాబట్టి ఒక నియమానుసారం ఐదు సోమవారాలు కానీ, ఐదు పౌర్ణములు కానీ, ఐదు మాస శివరాత్రులు కానీ సోమేశ్వర మరకత లింగాన్ని అభిషేకించి, అర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. ముఖ్యంగా అర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. పౌంఅర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. ణ్ణమి రోజున లింగాభిషేక జలాలతో స్నానం చేస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. అలాగే బ్రాహ్మీ ముహూర్తంలో మరకత సోమేశ్వర స్వామికి అభిషేకం చేస్తే పరమశివుని కటాక్షం త్వరగా సిద్ధిస్తుందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.


**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# శ్రీ చక్రం ఆకారంలో "దేవీ ఆలయం" - మహిళలే "పూజారులు"!

ఏదైనా దేవాలయానికి వెళ్లినా అక్కడ పురుషులే పూజారులుగా ఉంటారు. వాళ్లే అన్ని రకాల పూజలు నిర్వహిస్తారు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే గుడిలో మాత్రం మహిళలు అర్చకులుగా మారి పూజాదికాలు నిర్వహిస్తారు. వీరితో పాటు రైతులూ ఉంటారు. పైగా ఈ దేవాలయాన్ని శ్రీ చక్రం ఆకారంలో నిర్మించడం విశేషం. అంతేకాకుండా ఈ ఆలయం వెనుక మరికొన్ని ఆసక్తికరమైన అంశాలూ ఉన్నాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

పైన చెప్పిన వివరాలు అన్నీ దేవీపురం క్షేత్రం ప్రత్యేకతలు. త్రిపురసుందరి కోరి మరీ కట్టించుకున్న మహిమాన్వితమైన క్షేత్రం. దాదాపు 10 ఎకరాల్లో నిర్మించిన ఈ ఆలయం ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం దేవీపురంలో ఉంది. ఈ ఆలయాన్ని మహామేరు శ్రీ చక్రం ఆకారంలో నిర్మించారు. అంతేకాకుండా 108 అడుగుల ఎత్తు, 108 అడుగుల వెడల్పు, 9 ఆవరణలతో మూడు అంతస్తుల్లో ఈ గుడి ఉంటుంది. గర్భాలయంలో కొలువైన మూలమూర్తి.. సహస్రాక్షి రాజరాజేశ్వరిగా పూజలు అందుకుంటుంది. రాజరాజేశ్వరి దేవితో పాటు 108 దేవతల విగ్రహాలను ఉపాలయాల్లో ప్రతిష్ఠించారు. కులమతాలకు అతీతంగా ఎవరైనా దర్శించుకునేలా నిర్మించిన ఈ ఆలయం నిర్మాణం వెనుక ఆసక్తికరమైన కథనం ఉందిఎవరు నిర్మించారు: ముంబయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్‌లో అణుశాస్త్రవేత్తగా పని చేసేవారు డా. ప్రహ్లాద శాస్త్రి. అమ్మవారి భక్తుడు కావడంతో నిత్యం ధ్యానం చేసేవారు. అయితే ఇలానే ఓసారి ధ్యానంలో ఉన్నప్పుడు తన కోసం ఓ గుడి నిర్మించమని త్రిపురసుందరీదేవి ఆయన్ని ఆదేశించిందట. దాంతో చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి.. సొంతూరు వైజాగ్?కు చేరుకుని అమ్మవారి ఉపాసకుడిగా,మృతానంద స్వామిగా మారారు. అలా మొదటగా 1985లో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారట. అయితే అది పూర్తి కావడానికి దాదాపు 10 సంవత్సరాల సమయం పట్టిందంట. ఆలయ



నిర్మాణానికి తగిన చోటును వెతుకుతూ ఇక్కడ తవ్విన సమయంలో అగ్నిలో కాల్చిన గుర్తులున్న పంచలోహ శ్రీచక్ర మహామేరువు కనిపించిందట. దీని గతచరిత్ర పరిశోధిస్తే.. ఈ ప్రాంతంలో దాదాపు 250 సంవత్సరాల క్రితం గొప్ప యాగం జరిగినట్లుగా, అది పూర్తికాగానే ఆ శ్రీచక్ర మహామేరువును భూమిలో నిక్షిప్తం చేసినట్లుగా తెలిసిందట. దీంతో ఆ శ్రీచక్రాన్ని ఆధారంగా చేసుకునే ఇక్కడ ఆలయాన్ని రూపొందించారని ప్రశస్తి.కులమతాలకు అతీతంగా: ఇక్కడ పూజారులు ఎవరూ ఉండరు. స్థానిక రైతులు, మహిళలు మాత్రమే శ్రీ కూర్చుని పూజలు చేసుకునేలా శివలింగాలూ ఉంటాయి. చండీహోమం, నవావరణ అర్చన, రుద్రాభిషేకంతో పాటు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారిని పూజించి, ఏదయినా మొక్కుకుంటే త్వరగా నెరవేరుతుందనివిద్యా పూజా విధానాన్ని నేర్చుకుని ఇక్కడ అర్చకులుగా వ్యవహరిస్తున్నారు. రైతులకు తొలి ప్రాధాన్యం ఇచ్చే ఈ ఆలయంలో ఎవరైనా పూజారులుగా పనిచేయొచ్చని అంటారు ఆలయ నిర్వాహకులు. ఇంకా.. శివాలయంలో ఒకేసారి 1000 మంది కూర్చుని పూజలు చేసుకునేలా శివలింగాలూ ఉంటాయి. చండీహోమం, నవావరణ అర్చన, రుద్రాభిషేకంతో పాటు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారిని పూజించి, ఏదయినా మొక్కుకుంటే త్వరగా నెరవేరుతుందని భక్తుల నమ్మకం. ఇక మహాశివరాత్రి, కార్తికమాసం, దేవీనవరాత్రుల సమయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచీ భక్తులు ఈ క్షేత్రానికి వస్తుంటారు.

అమ్మాయిల కోసం గురుకుల పాఠశాల: కేవలం ఆలయం మాత్రమే కాకుండా శ్రీ విద్యా ట్రస్టు నేతృత్వంలో అమ్మాయిల కోసం "అమృతకన్య" అనే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. ఔత్సాహికులకు చదువుతోపాటు అమ్మవారి సాధనపట్ల కూడా అవగాహన కల్పిస్తారు. అదే విధంగా మహిళలకు పలు అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు అందించి, ఆదాయబాట పట్టేలానూ ప్రోత్సహిస్తున్నారు.

ఎలా చేరుకోవాలి: ఈ ఆలయం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని దేవీపురంలో ఉంది. కాబట్టి రైలు ద్వారా రావాలనుకునే భక్తులు అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో దిగి అక్కడి నుంచి బస్సులు, ప్రైవేట్? వాహనాల ద్వారా గుడి వద్దకు చేరుకోవచ్చు. రైల్వే స్టేషన్? నుంచి దేవాలయానికి 12 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది.

# ప్రపంచ నవ్వుల దినోత్సవం" - నవ్వకపోవడంతో ఏం కోల్పోతున్నారో తెలుసా?




"నవ్వడం యోగమో కాదో తెలియదుగానీ.. నవ్వకపోవడం మాత్రం ఖచ్చితంగా రోగమే"! అవును మరి, మనస్ఫూర్తిగా నవ్వితే మెదడులో మన మనసుకు నచ్చిన దోస్తులాంటి బీటా-ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి. బ్రెయిన్?ను ప్రెషర్?లోకి నెట్టే కార్టిసాల్, ఎపినెఫ్రిన్ వంటి ఎనిమీ హార్మోన్స్ తగ్గిపోతాయి. ఫస్ట్ ఇవి రెండూ జరిగితే చాలు, రోజంతా మనస్సు హాయిగా ఉంటుంది. ఇక ఆ తర్వాత అన్నీ లాభాలే అంటే నమ్మాల్సిందే.మరి, ఇంతకీ మీలోని ఆ మనిషి "మర మనిషి"లా ఎందుకు మారిపోతున్నాడట? కేవలం టాస్క్? యాక్సెప్టెడ్?, టాస్క్? కంప్లీటెడ్ అని పలకడానికి మాత్రమే పెదాలను వాడుతూ.. ఎలాంటి ఫీలింగ్స్ లేని రోబో వెర్షన్?లా ఎందుకు బిహేవ్? చేసున్నాడట? ఈ పరిస్థితి లాంగ్? టైమ్?లో ఎలాంటి సమస్యలను.. కాదు కాదు, ఎంతటి ముప్పును తెచ్చి పెడుతుందో ఆ మనిషి కాస్తైనా ఐడియా ఉందా?? మనసులోకి బందిపోట్ల తీరుగా చొరబడే నెగెటివ్ థాట్స్?ను.. ఒఆ మనిషికి తెలుసంటనా..? లేదంటనా?? సరే, ఇప్పటిదాకా జరిగిందేదో జరిగిపోయింది. ఇవాళ "ప్రపంచ నవ్వుల దినోత్సవం". ప్రతి ఏటా మే ఫస్ట్ సండేను ఇలా స్నంత వరకూ టాస్క్ ఉంటుంది. ఇంకా చెప్పాలంటే జీవించి ఉన్నంత వరకూ ఏదో ఒక టాస్క్? రన్? అవుతూనే ఉంటుంది. దానికి నవ్వడాన్ని ఆపడం ఎందుకు? ఇవి రెండూ వేర్వేరు విషయాలు కదా! మీకు తెలుసా? సీరియస్?గా, మానసిక ఒత్తిడితో పనిచేయడం కన్నా, ఆహ్లాదకర వాతావరణంలో పనిచేస్తే ఔట్? పుట్? క్వాలిటీగా వస్తుందని రీసెర్చ్?లు చెబుతున్నాయి. సంతోషంగా పనిచేసే ఉద్యోగులు ఇతరులకన్నా 13% ఎక్కువ రిజల్ట్? తెస్తున్నారని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన "సైద్ బిజినెస్ స్కూల్" రీసెర్చ్ వెల్లడించింది. సో.. నీ టాస్క్? పర్ఫెక్ట్?గా కంప్లీట్? కావడానికి కూడా నువ్వు నవ్వాలంట గురూ!చైన్ లింక్..ఇక నీ పర్సనల్?, ఫ్యామిలీ, రిలేషన్స్.. వీటన్నింటినీ బలంగా లింక్? చేసే అత్యంత బలమైన గొలుసు ఏదైనా ఉందంటే, చెబితే నమ్మవుగానీ అది నీ నవ్వేనట! ముఖంలో చిరునవ్వుతో కనిపించే వారిని చూస్తే ఎదుటివారికి ఒక రిలాక్సేషన్? ఫీల్? కలుగుతుందట. అప్రయత్నంగా వారి పెదాలపైనా ఒక స్పార్క్? జనరేట్? అవుతుందట. కాలిఫోర్నియా యూనివర్సిటీ పరిశోధకులు దాదాపు 30 ఏళ్ల పాటు నిర్వహించిన లాంగిట్యూడినల్ అధ్యయనం ప్రకారం.. మనస్ఫూర్తిగా నవ్వుతూ కనిపించే వారు ఇతరులతో పోలిస్తే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తేల్చింది. నవ్వేవారు అందరికీ నచ్చేస్తారు. అందరికీ లవబుల్? అయిపోతారట. అంతే మరి.. ఎక్కడ చూసినా రాళ్లు కుప్పలు తెప్పలు. రత్నాలు మాత్రమే అక్కడక్కడా! పక్కవాళ్లు కూడా పట్టుకుంటారు.. కాస్త జారనివ్వు బాసూ!

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!

'ఏకాగ్రత, జ్ఞాపకశక్తి' తగ్గిపోతోందా - ఈ పనులతో మీ బ్రెయిన్ షార్ప్‌గా పనిచేస్తుందట!

జ్ఞాపకాలు పదేపదే గుర్తుకొస్తూ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేసే అరుదైన ఆప్తులు. జ్ఞాపకశక్తిని కలిగి ఉండటం ఓ అరుదైన వరం. అదే లేకుంటే మన జీవితానికి ఎలాంటి విలువ లేదు. వ్యక్తి సామాజిక, భావోద్వేగ స్పందనల్లో, అర్థవంతమై పనితీరుల్లో జ్ఞాపకశక్తి కీలక పాత్ర పోషిస్తుంది. మరి ఇంతటి శక్తి సాధనం మన బ్రెయిన్?లో ఎలా పనిచేస్తుంది? ఎప్పుడో జరిగిన సంఘటనల్ని సైతం ఇప్పటికీ ఎలా గుర్తుంచుకుంటుంది? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!జ్ఞాపకాలు 3 రకాలు :సెన్సువల్ మెమొరీ : దీన్నే ఇంద్రియ జ్ఞానం లేదా షార్ట్ టర్మ్ మెమొరీ అని కూడా అనొచ్చు. కొన్ని మిల్లీసెకన్లు మాత్రం ఇది ఉంటుంది. వాసన, శబ్దాలు, దృశ్యాలు లాంటి వాటిని అర్థం చేసుకునేంత సేపు మాత్రమే ఈ జ్ఞాపకం పనిచేస్తుంది. కళ్లు, ముక్కు, నాలుక, చెవులు, చర్మం నుంచి వచ్చే సమాచారాన్ని మెదడులోని ఐదు ఇంద్రియా జ్ఞాన ప్రాంతాలు ప్రాసెస్ చేయడానికి ఇది ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.వర్కింగ్ మెమొరీ : మెదడులోని సమాచారాన్ని కొద్ది సేపు మాత్రమే తాత్కాలికంగా గుర్తుంచుకుని, దాన్ని ఉపయోగించడానికి సహాయపడే మానసిక వ్యవస్థ ఇది. ఎలాగంటే, ఓ వ్యక్తి చెప్పిన మొబైల్ నంబరు లేదా చిరుమానాను రాసే వరకు గుర్తుంచుకుంటుంది. ఇది బలహీనంగా ఉంటే చదవడం, నేర్చుకోవడం, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బందులు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు.లాంగ్ టర్మ్ మెమొరీ : జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు, అలవాట్లు, నైపుణ్యాలు, సమాచారం, అనుభవాలు, వాస్తవాలు, భావోద్వేగ అనుబంధాలు లాంటి వాటిని బ్రెయిన్?లో సుదీర్ఘకాలం నిక్షిప్తం చేసే సామర్థ్యం దీనిది. అపరిమితమైన సమాచారాన్ని ఇది భద్రపరుస్తుందంటున్నారు నిపుణులు. జ్ఞాపకాల్ని స్టోరేజ్ చేయడం, అవసరమైనప్పుడు రీకాల్ చేసుకోవడం దీని విధులని పేర్కొంటున్నారు.మీ పిల్లల్లో ఈ లక్షణాలు ఉన్నాయా? - అయితే పోషకాహార లోపం ఉన్నట్టేనట!వర్కింగ్ మెమొరీ పరిమితం : మనం ఎంత సమర్థంగా చదవగలం, గుర్తుంచు కోగలం అన్న దానిని వర్కింగ్ మెమొరీ నిర్ధారిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మన అలవాట్లను మార్చుకోవడం, కొన్ని రకాల సులభతర పద్ధతుల్ని అలవరచుకోవడం ద్వారా వర్కింగ్, దీర్ఘకాల జ్ఞాపకాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని అంటున్నారు.ఫోన్లకు దూరంగా జరగండి : స్మార్ట్?ఫోన్లు మీ వర్కింగ్ మెమొరీ సామర్థ్యాన్ని తగ్గిస్తాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ముఖ్యంగా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందట. చివరికి ఫోన్ మీకు దగ్గరలో ఉన్నా, సైలెంట్ మోడ్?లో పెట్టినా, జ్ఞాపకశక్తిని అందుకునే సామర్థ్యాన్ని హరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, మనకు తెలియకుండానే మెదడు స్మార్ట్?ఫోన్లు వైపు లాగుతుంటుంది. కనీసం నోటిఫికేషన్లు అయినా చూద్దామనే భావన మనసులో కలుగుతూ ఉంటుంది. కాబట్టి, ఒక అంశంపై దృష్టి సారించాలనుకున్నప్పుడు ఫోన్?ను దగ్గరలో లేకుండా చూసుకోవాలి.మెదడుతో పరుగులు వద్దు : చదువు, ఉద్యోగం,



ఉద్వేగాల ఒత్తిడి మన బ్రెయిన్?లోని జ్ఞాపకశక్తి జాగాను చాలా వరకు కబ్జా చేస్తాయి. ఏ విషయంలోనైనా మీరు ఆందోళన చెందుతున్నా, పరుగులు తీసే ఆలోచనలతో పక్కదోవ పడుతున్నా, వర్కింగ్ మెమొరీని చాలా వరకు ఖర్చు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మెదడు ఆలోచనల్ని అదుపులో పెట్టుకోవడం, సేదతీరడం లాంటి సాధనాల ద్వారా క్రియాశీలక జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని, ఒత్తిడిని తగ్గించుకోవచ్చంటున్నారు. యోగా, ధ్యానం, బ్రీతింగ్ టెక్నిక్?లు దీనికి సహాయపడతాయట. ముక్కు ద్వారా లోతైనా శ్వాస తీసుకొని, కొద్ది సేపు ఆపి, నోటి ద్వారా నెమ్మదిగా గాలి వదలడం లాంటి సాధనాలు చేయొచ్చు. ఇలా 5 నిమిషాల పాటు పునరావృతం చేసినట్లయితే నాడీ వ్యవస్థపై ఒత్తిడి తగ్గి, అభ్యసన అవకాశాలు మెరుగుపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

చంకింగ్?ను (విభజన) పాటించండి : పెద్ద సమాచారం లేదా డేటాను చిన్నచిన్న అర్థవంతమైన ముక్కలుగా విభజించి సులభంగా గుర్తు పెట్టుకునే, ప్రాసెస్ చేసే ప్రక్రియను అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు. ఎలాగంటే, కొన్ని ఫోన్ నంబర్లు లేదా జాబితాలు/పదాల్ని గుర్తు పెట్టుకోవాలనుకోండి. వాటిని చిన్న చిన్న ముక్కలుగా విడగొట్టి గ్రూపులుగా మెదడులో భద్రపరచుకుంటే, వాటిని జ్ఞాప్తికి తెచ్చుకోవడం ఈజీ అవుతుంది. ఈ క్రమంలో స్టేజీ ఎక్కి ఒక ప్రజంటేషన్ ఇవ్వాలన్నా ఇదే పద్ధతిని పాటిస్తే, మీరు చెప్పే ముఖ్యమైన పాయింట్లు వినే వారికి చక్కగా అర్థమవుతాయి. అర్థవంతమైన సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో విభజించే విధానాన్ని అలవరచుకోవడం ఇక్కడ చాలా కీలకం. దీనివల్ల బ్రెయిన్?పై భారం తగ్గి సునాయసంగా జ్ఞాపకం చేసుకోగలుగుతామట.తిరిగి పొందడం అలవరుచుకోండి : ఒక విషయాన్ని నేర్చుకున్న తర్వాత దాన్ని ఎంత త్వరగా మరిచిపోతామో 19వ శతాబ్దంలో జర్మనీ మానసిక శాస్త్రవేత్త హెర్మన్ ఎబింగాస్ (ఆధారాలతో రుజువు చేశారు. మనం నేర్చుకున్న విషయాల్లో కొన్నింటిని కనీసం 30 నిముషాల్లోపే, దాదాపు సగభాగం వరకు మరిచిపోతామని ఆయన శాస్త్రీయంగా నిరూపించారు. మిగిలిన వాటిని మరుసటి రోజుకు మరిచిపోతామని పేర్కొన్నారు. స్వల్ప సమయంలో ఎక్కువ విషయాన్ని నేర్చుకోవాలనుకున్నప్పుడు ఒకసారి విన్న, చూసిన, నేర్చుకున్న దానిని తిరిగి పొందడం ద్వారా సాధన చేయాలన్నారు. నోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి బదులుగా వాటిని పక్కనబెట్టి, ముఖ్యమైన భావనల్ని మననం చేసుకోవడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. నోట్స్ చూడకుండా, మీరు ఒక విషయాన్ని వేరొకరికి బోధిస్తున్నట్లుగా, చురుకుగా బిగ్గరగా అంటూ ఉండమని సూచిస్తున్నారుమధ్యలో విరామం తీసుకోండి : ఒకేసారి మొత్తం చదవకండి. విషయాన్ని దీర్ఘకాలికంగా గుర్తుంచుకోవడం కోసం, మధ్యనోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి మధ్యలో విరామం తీసుకుంటూ రివిజన్ చేయండి. దీనివల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. కొత్త విషయాన్ని నేర్చుకున్న 2 రోజులు, 7 రోజులు, చివరగా 30 రోజుల తర్వాత రివిజన్ చేయండి. ఈ రోజు, రేపు, ఎల్లుండి చదివి, 7వ రోజున ఆ విషయం గుర్తుందో లేదా తనిఖీ చేయడానికి పేపర్ లేదా కంప్యూటర్?పై రాయండి.సరిగా నిద్రపోండి : గాఢ నిద్రలో జ్ఞాపకాలు స్థిరపడతాయంటున్నారు నిపుణులు. క్రమబద్ధమైన నిద్రవేళలు జ్ఞాపక శక్తి పెరుగుదలకు దోహదపడతాయని సూచిస్తున్నారు.వ్యాయామం : ఏరోబిక్ వ్యాయామం మెదడుకు రక్త ప్రసరణను పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని పేర్కొంటున్నారు.జ్ఞాపకం అనేది కేవలం మేధస్సుకు సంబంధించిన విషయం ఒక్కటే కాదని, అది వ్యూహానికి సంబంధించిందని తెలియజేస్తున్నారు. మన జీవన విధానంలో, చదువులో, పనిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే జ్ఞాపక శక్తిని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చునని సలహా ఇస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# గంభీర్‌కు కోహ్లీ గట్టి కౌంటర్




మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రాహుల్ ద్రావిడ్ కోచింగ్ స్టైల్‌ను అభినందిస్తూ, ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, టీమ్ మేనేజ్‌మెంట్‌పై పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశారు.2020 నుంచి 2022 వరకు ఫామ్ కోల్పోయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు.భారత క్రికెట్‌లో ఎప్పుడూ హాట్ టాపిక్‌గా ఉండే విరాట్ కోహ్లీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్?ల మధ్య కోల్డ్ వార్ మరోసారి ముదిరినట్లు కనిపిస్తోంది. ఇటీవల జరిగిన ఒక ఆర్‌సీబీ ఈవెంట్‌లో విరాట్ కోహ్లీ తన కెరీర్‌లోని కష్టకాలం, మానసిక ఆరోగ్య సమస్యల గురించి మాట్లాడారు. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ఉద్దేశించి చేసిన పరోక్ష విమర్శలేనని క్రికెట్ వర్గాల్లో గట్టిగా ప్రచారం జరుగుతోంది. ద్రావిడ్ కోచింగ్ స్టైల్‌ను ఆకాశానికెత్తిన కోహ్లీ.. గంభీర్ పేరు ఎత్తకుండానే ప్రస్తుత మేనేజ్‌మెంట్‌పై అసంతృప్తి వెళ్లగక్కడం సంచలనంగా మారింది.కోహ్లీ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాక, 2020 నుంచి 2022 వరకు ఫామ్ కోల్పోయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఆ సమయంలో అప్పటి హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ తనకు మానసిక ప్రశాంతతను ఇచ్చారని కోహ్లీ గుర్తుచేసుకు న్నారు. "రాహుల్ భాయ్, విక్రమ్ నాపై చూపించిన శ్రద్ధ మాటల్లో చెప్పలేను. అంతర్జాతీయ స్థాయిలో అలాంటి ఒత్తిడిని ఎలా ఎదుర్కోనాలో ద్రావిడ్‌కు బాగా తెలుసు. నేను తీవ్రమైన ఇన్సెక్యూరిటీలో ఉన్నప్పుడు నన్ను ఒక బిడ్డలా చూసుకున్నారు. వారి కోసమైనా మైదానంలో కష్టపడాలి, పరుగుల వరద పారించాలి అనే కసి నాలో పెరిగింది. ద్రావిడ్ సపోర్ట్ వల్లే నేను మళ్లీ టెస్టుల్లో రాణించగలిగాను" అని కోహ్లీ మనసులోని మాటను పంచుకున్నారు.రాహుల్ ద్రావిడ్ పదవీ కాలం ముగిశాక గౌతమ్ గంభీర్ టీమిండియా కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి సీనియర్ ఆటగాళ్లకు, గంభీర్‌కు అస్సలు పడటం లేదనే వార్తలు నిత్యం వస్తూనే ఉన్నాయి. గంభీర్ కోచింగ్ స్టైల్ చాలా కఠినంగా, ఆటగాళ్లలో అభద్రతాభావం పెంచేలా ఉంటుందని టాక్. దీనికి బలం చేకూరుస్తూ కోహ్లీ కూడా.. టీమ్ మేనేజ్‌మెంట్‌లో డబుల్ స్టాండర్డ్స్ పెరిగిపోయాయని, ఒకరోజు అండగా ఉంటూనే మరో వారం రోజుల్లో ఆటగాళ్ల శైలిని ప్రశ్నిస్తున్నారని ఇండైరెక్ట్‌గా గంభీర్‌పై ఫైర్ అయ్యారు. గతేడాది మే 2025 లో విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు కూడా.. గంభీర్ ఒత్తిడి వల్లే కోహ్లీ ఈ నిర్ణయం తీసుకున్నాడనే ఆరోపణలు వచ్చాయి. రోహిత్, కోహ్లీలను తప్పించి శుభ్‌మన్ గిల్‌కు టెస్ట్ కెప్టెన్సీ ఇవ్వాలని గంభీర్ పట్టుబట్టడం వల్లే కోహ్లీ టెస్టులకు గుడ్ బై చెప్పాడనేది ఫ్యాన్స్ వాదన.

# ఆధార్ కార్డు వినియోగించేవారికి బిగ్ అలర్ట్




ఆధార్ కార్డు ఉన్నవారికి బిగ్ అలర్ట్. యూఐడీఏఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంఆధార్ యాప్‌ను పూర్తిగా నిలిపివేసింది. యాప్ సేవలను పూర్తిస్థాయిలో నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి కొత్త ఆధార్ యాప్‌ను మాత్రమే ఉపయోగించాలని సూచించింది. కొత్త ఆధార్ యాప్ అందరూ వాడాలని యూఐడీఏఐ సిఫార్సు చేసింది. కొత్త యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది. కేంద్రం గత ఏడాది డిసెంబర్‌లో ఆధార్ కొత్త యాప్‌ను ప్రారంభించింది. ఆ యాప్‌లో అన్నీ సేవలు అందుబటులో ఉన్నాయి. దీంతో ఎంఆధార్ యాప్ సేవలను నిలిపివేశారు.కొత్త ఆధార్ యాప్"ఎంఆధార్ యాప్‌త్వరలోనిలిపివేయబడుతోంది. ఇప్పుడు కొత్త ఆధార్ యాప్‌తో మరింత స్మార్ట్, వేగవంతం, సురక్షితమైన డిజిటల్ ప్రయాణాన్ని అనుభవించండి. సురక్షితమైన ా= ఆధారిత ఆధార్ షేరింగ్ నుండి మెరుగైన గోప్యతా నియంత్రణలు, ఆధార్ సేవలకు నిరంతరాయ యాక్సెస్ వరకు.. మీ డిజిటల్ గుర్తింపు అనుభవాన్ని సరళతరం చేయడానికి ఈ కొత్త యాప్ రూపొందించబడింది. ఆధార్ యాప్‌ను ఇప్పుడే డౌన్‌లోడ్ చేసుకోండి" అంటూ యూఐడీఏఐ పేర్కొంది.క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే..ఈ ఏడాది జనవరి 28న ఆధార్ యాప్ కొత్త వెర్షన్‌ను కేంద్రం విడుదల చేసింది. ఇందులో మరిన్ని ఫీచర్లను జోడించింది. ఈ యాప్‌లో మీరు ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా వివరాలను అప్డేట్ చేసుకోవచ్చు. అంతేకాకుండా మీ ఆధార్‌లో ఏ వివరాలు అయితే అవసరమో వాటిని మాత్రమే ఇతరులతో షేర్ చేసుకోవచ్చు. గతంలో ఆధార్ కార్డులను డిజిటల్‌గా నిల్వ చేసుకునేందుకు ఎంఆధార్ యాప్ ఉపయోగించేవారు. అయితే ఈ యాప్ ద్వారా ఎలాంటి సమాచారాన్ని అప్డేట్ చేసుకోవడం కుదరదు. కొత్త ఆధార్ యాప్‌లో అన్నీ సేవలు ఒకేచోట లభిస్తున్నాయి. దీంతో కోడ్ గుర్తింపు ధృవీకరణ ఫీచర్ అందుబాటులో ఉంది. అంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఆధార్ ధృవీకరణ పూర్తవుతుంది. దీంతో మీరు జిరాక్స్ కాపీ ఇవ్వాల్సిన అవసరం లేకుండా ఆధార్ యాప్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. మీరు సిమ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్, హోటళ్లు, దేవాలయాల్లో అవసరమైన చోట సులువుగా ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయొచ్చు.

# వండర్ వైభవ్..



తన వయసు పిల్లలంతా వేసవి సెలవులను ఆస్వాదిస్తుంటే.. ఐపీఎల్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 7 ఫోర్లు, 10సిక్సర్లతో 93) మాత్రం వరల్డ్ క్లాస్ బౌలర్లను ఓ ఆటాడుకుంటున్నాడు. తన బ్యాట్ పవర్‌తో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నాడు. బంతి ఏ బౌలర్ చేతుల్లోంచి వచ్చినా ఈ బుడ్డోడి బ్యాట్ తాకగానే బౌండరీ దాటేస్తోంది. ఈ కుర్ర హీరో విధ్వంసానికి ఈసారి లక్నో సూపర్ జెయింట్స్ బలైపోయింది..! చివరి మ్యాచ్‌ల్లో గెలిచి పరువైనా దక్కించుకోవాలని ఆశించిన జెయింట్స్ ఈ సూర్య 'ప్రతాపం' ముందు తేలిపోయింది. భారీ లక్ష్య ఛేదనలో ఖతర్నాక్ షాట్లతో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించిన సూర్యవంశీ రాజస్థాన్‌కు అద్భుత విజయం అందించి జట్టును ప్లేఆఫ్స్ రేసులో నిలిపాడు.

జైపూర్: ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే తప్పక గెలువాల్సిన పోరులో రాజస్థాన్ రాయల్స్ సత్తాచాటింది. వైభవ్ వీరబాదుడు బ్యాటింగ్‌తో చెలరేగడంతో సొంతగడ్డపై మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో లక్నోపై ఘన విజయం సాధించింది. లీగ్‌లో ఏడో విజయంతో పంజాబ్‌ను వెనక్కునెట్టి నాలుగో స్థానానికి చేరింది. తమ చివరి మ్యాచ్‌లో గెలిస్తే ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా రాయల్స్ నేరుగా ప్లేఆఫ్స్ చేరుకోనుంది. లక్నో ఇచ్చిన 221 పరుగుల లక్ష్యాన్ని రాయల్స్ 19.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి అందుకుంది. ధ్రువ్ జురెల్ (38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 53 నాటౌట్), స్టాండిన్ కెప్టెన్ యశస్వి జైస్వాల్ (43) కూడా రాణించారు. తొలుత మిచెల్ మార్ష్ (57 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 96), జోష్ ఇంగ్లిస్ (29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 60) మెరుపులతో లక్నో 20 ఓవర్లలో 220/5 స్కోరు చేసింది. వైభవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.దంచుడే.. దంచుడుసూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్‌కు జైస్వాల్, జురెల్ మెరుపులు తోడవడంతో భారీ లక్ష్యాన్ని రాజస్థాన్ అలవోకగా అందుకుంది.ఓపెనర్లు జైస్వాల్, వైభవ్ తొలి వికెట్‌కు 75 రన్స్ జోడించి విజయానికి బాటలు వేశారు. తొలి ఓవర్లోనే నాలుగు ఫోర్లు కొట్టిన జైస్వాల్.. మోసిన్ ఖాన్ వేసిన నాలుగో ఓవర్లో 6, 4, 4, 4తో విజృంభించాడు. తన స్టయిల్‌కు భిన్నంగా తొలి పది బంతుల్లో 5 రన్స్ మాత్రమే చేసిన సూర్యవంశీ.. మయాంక్ ఐదో ఓవర్లో సిక్సర్ల ఖాతా తెరిచాడు. ప్రిన్స్ యాదవ్‌ను 6,4,6తో శిక్షించి పవర్ ప్లేను 71/0తో ముగించాడు. ఏడో ఓవర్లో జైస్వాల్‌ను ఔట్ చేసిన ఆకాశ్ సింగ్ లక్నోకు బ్రేక్ ఇచ్చాడు. కానీ, ఈ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. జురెల్ తోడుగా సూర్యవంశీ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వచ్చాడు. ఆకాశ్ వేసిన తొమ్మిదో ఓవర్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 26 రన్స్ పిండుకున్నాడు.23 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్న ఈ యంగ్ బ్యాటర్ తర్వాత మరింత భారీ షాట్లతో స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశాడు. ప్రిన్స్ ఓవర్లో 6, 6 బాదాడు. ఇక, మయాంక్ బౌలింగ్‌లో ధ్రువ్ 4, 6, 6 కొడితే.. వైభవ్ రెండు సిక్సర్లు బాదడంతో ఏకంగా 29 రన్స్ లభించాయి. స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ బౌలింగ్‌లో 6, 4 కొట్టి 90ల్లోకి వచ్చిన వైభవ్ సెంచరీ చేసేలా కనిపించాడు. కానీ, మోసిన్ వేసిన 14వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి సమద్‌కు క్యాచ్ ఇవ్వడంతో రెండో వికెట్‌కు 105 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అప్పటికి 180/2తో నిలిచిన రాయల్స్ గెలుపు ఖాయం అయింది. వరుసగా 26 బంతుల్లో ఒక్క బౌండరీ ఇవ్వని లక్నో బౌలర్లు

# ప్రైవేట్ జాబ్ చేస్తూ ఈ నెలలో రిటైర్ అవుతున్నారా?




ప్రైవేట్ రంగంలో పనిచేసే లక్షలాది మంది ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత ఒక పెద్ద ఆందోళనగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీవితాంతం స్థిరమైన పెన్షన్ హామీ లేకపోవడంతో, వృద్ధాప్యంలో ఆదాయం ఎలా వస్తుందనే ప్రశ్న చాలా మందిని కలవరపెడుతుంది. అయితే ప్రతి నెలా జీతం నుండి ్రాఖీ కట్ అవుతున్న ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (జూఖీూ) ఆధ్వర్యంలోని ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్ (జూూ) ఒక ముఖ్యమైన భరోసాను అందిస్తోంది.చాలామంది ఉద్యోగులు ్రాఖీలో జమయ్యే మొత్తం పదవీ విరమణ సమయంలో ఒకేసారి లభిస్తుందని మాత్రమే భావిస్తారు. కానీ ఇందులో ఒక కీలక అంశం జూూ. ఉద్యోగి జీతం నుంచి కట్ అయ్యే ్రాఖీతో పాటు, యజమాని చెల్లించే వాటాలో ఒక భాగం జూూ ఖాతాలో జమ అవుతుంది. ఈ మొత్తం ఉద్యోగి పదవీ విరమణ తర్వాత నెలవారీ పెన్షన్ రూపంలో అందుతుంది. ఈ పెన్షన్ పొందడానికి కనీసం 10 సంవత్సరాల పెన్షన్‌కు అర్హత గల సర్వీస్ పూర్తి చేయాలి. అలాగే పూర్తి పెన్షన్ ప్రయోజనం పొందాలంటే ఉద్యోగి వయస్సు 58 సంవత్సరాలు పూర్తి కావాలి.ఇక్కడ పెన్షన్ అర్హత గల జీతం విషయంలో ఒక ముఖ్యమైన నిబంధన ఉంది. జూఖీూ ప్రస్తుత నియమాల ప్రకారం.. పెన్షన్ లెక్కించేందుకు గరిష్ఠ జీత పరిమితి నెలకు రూ.15,000 మాత్రమే. అంటే ఉద్యోగి బేసిక్ జీతం ఎంత ఎక్కువగా ఉన్నా, పెన్షన్ మాత్రం రూ.15,000 ఆధారంగానే లెక్కించబడుతుంది. ఉదాహరణకు కన్హయ్య అనే ఉద్యోగి మే 2026లో పదవీ విరమణ చేస్తున్నారని, అతను మొత్తం 50 సంవత్సరాలు జూూ కాంట్రిబ్యూషన్ చేశాడని అనుకుందాం. అప్పుడు అతని పెన్షన్ లెక్కింపు ఇలా ఉంటుంది: (15,000 ఐ 50)⁄ 70 = రూ.10,714 (సుమారుగా). అంటే కన్హయ్యకు పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా సుమారు రూ.10,714 పెన్షన్ వస్తుంది.అయితే ఈ పథకంలో వయస్సు కీలక పాత్ర పోషిస్తుంది. ఉద్యోగి 58 ఏళ్లు పూర్తి కాకముందే పెన్షన్ తీసుకోవాలని నిర్ణయిస్తే, ప్రతి సంవత్సరం 4 శాతం చొప్పున పెన్షన్‌లో కోత పడుతుంది. ఉదాహరణకు 50 ఏళ్ల వయస్సులోనే పెన్షన్ ప్రారంభిస్తే, మొత్తం పెన్షన్‌లో గణనీయమైన తగ్గుదల ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందువల్ల జూఖీూ-జూూ పథకం ప్రైవేట్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో కనీస స్థిర ఆదాయాన్ని అందించే ఒక ముఖ్యమైన ఆర్థిక రక్షణగా మారుతోంది.

# ఏరికోరి తెస్తే.. ఫ్రాంచైజీలకే వెన్నుపోటు పొడిచిన నలుగురు..



క్రికెట్ ప్రపంచంలో ఐపీఎల్ ఇచ్చే మజానే వేరు. ఇక్కడ గెలిస్తే బ్రహ్మరథం పడతారు, ఓడితే అంతే వేగంగా పాతాళానికి నెట్టేస్తారు. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో కొందరు కెప్టెన్లు తమ వ్యూహాలతో, పేలవమైన ఆటతీరుతో సొంత జట్లకే పెద్ద శాపంగా మారారు. ఆ ఫ్రాంచైజీల కొంపముంచిన ఆ నలుగురు కెప్టెన్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.రూ.27 కోట్ల భారంగా మారిన రిషభ్ పంత్..!లక్నో సూపర్ జయంట్స్ జట్టు మెగా వేలంలో రికార్డు స్థాయిలో దాదాపు రూ.27 కోట్లు వెచ్చించి రిషభ్ పంత్‌ను దక్కించుకోవడమే కాకుండా సారథ్య బాధ్యతలు కూడా అప్పగించింది. అయితే, పంత్ ఆ నమ్మకాన్ని పూర్తిగా వమ్ము చేశాడు. ఈ సీజన్‌లో లక్నో జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా తప్పుకున్న మొదటి జట్టుగా నిలిచింది. పంత్ బ్యాటింగ్‌లోనూ ఘోరంగా విఫలమయ్యాడు. 11 మ్యాచ్‌ల్లో కేవలం 251 పరుగులు మాత్రమే చేశాడు, అది కూడా 138 స్వల్ప స్ట్రైక్ రేట్‌తో. మైదానంలో పంత్ తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, విచిత్రమైన బ్యాటింగ్ ఆర్డర్ మార్పులు లక్నో యాజమాన్యాన్ని, యజమాని సంజీవ్ గోయెంకాను తీవ్ర అసంతృప్తికి గురిచేశాయి. వచ్చే ఏడాది అతడిని కెప్టెన్సీ నుంచి తప్పించడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఐపీఎల్ హిస్టరీలోనే గుండెను పిండేసే ఫొటో: అశ్విన్ఢిల్లీ క్యాపిటల్స్ కొంపముంచిన అక్షర్ పటేల్ నిర్ణయాలు..ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు నాయకత్వం వహించిన అక్షర్ పటేల్, అటు ఆటగాడిగా ఇటు కెప్టెన్‌గా పూర్తిగా చేతులెత్తేశాడు. టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వస్తున్నప్పటికీ, 9 ఇన్నింగ్స్‌లలో కేవలం 100 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక బౌలింగ్‌లోనూ కెప్టెన్‌గా తనను తాను తక్కువగా వాడుకుంటూ, 12 మ్యాచ్‌ల్లో కేవలం 36 ఓవర్లు మాత్రమే వేశాడు. అభిషేక్ పోరెల్ లాంటి ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను పక్కన పెట్టడం, కీలక సమయాల్లో ఒత్తిడిని అధిగమించలేకపోవడంతో ఢిల్లీ ప్లేఆఫ్స్ ఆశలు దాదాపు గల్లంతయ్యాయి. వచ్చే సీజన్ నుంచి ఢిల్లీ జట్టు యాజమాన్య బాధ్యతలు మారనుండటంతో అక్షర్‌ను సారథిగా తొలగించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.కేకేఆర్ 'తాత్కాలిక' తలనొప్పి.. అజింక్య రహానే..కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టుకు సరైన ప్రత్యామ్నాయం లేకపోవడంతో 37 ఏళ్ల వెటరన్ ఆటగాడు అజింక్య రహానేకు కెప్టెన్సీ అప్పగించారు. అయితే ఆధునిక టీ20 క్రికెట్ వేగాన్ని అందుకోవడంలో రహానే పూర్తిగా విఫలమయ్యాడు. కేవలం 133 స్ట్రైక్ రేట్‌తో 237 పరుగులు మాత్రమే చేసిన రహానే, పవర్‌ప్లే ఓవర్లలో జట్టుపై తీవ్ర ఒత్తిడి పెంచాడు. తన నెమ్మదైన ఆటతీరును విమర్శించిన వారిని 'అసూయపరులు' అంటూ

# బ్యాంక్ అకౌంట్ ఉన్నవాళ్లకు గుడ్ న్యూస్. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. ఇక ఆ బాధ ఉండ




డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో మన చేతిలో మొబైల్ ఉంటే చాలు.. బ్యాంకింగ్ పనులన్నీ చిటికెలో పూర్తవుతాయి. అయితే ఈ సౌలభ్యంతో పాటు కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంక్ యాప్‌లు, వెబ్‌సైట్ల రూపకల్పనలో వినియోగదారులను తప్పుదారి పట్టించే డార్క్ ప్యాటర్న్‌ పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గడువు విధించింది.ఏమిటీ డార్క్ ప్యాటర్న్‌బ్యాంకింగ్ సేవలను వాడుకునేటప్పుడు మనకు తెలియకుండానే అదనపు ఛార్జీలు పడటం, అవసరం లేని ఇన్సూరెన్స్ లేదా సర్వీసులను పదేపదే పాప్ అప్‌ల ద్వారా చూపించడం, క్లిష్టమైన నిబంధనలతో గందరగోళానికి గురిచేయడం వంటి వాటిని డార్క్ ప్యాటర్న్స్ అంటారు. ఇవి వినియోగదారులను తప్పుదోవ పట్టించి, డబ్బులు ఖర్చు పెట్టేలా చేస్తాయి.ఆర్బీఐ కీలక ఆదేశాలు.. 2026 జూలై డెడ్ లైన్‌వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి ఆర్‌బీఐ రెస్పాన్సిబుల్ బిజినెస్ కండక్ట్ అమెండ్మెంట్ డైరెక్షన్ 2026 ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది.బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో ఉన్న అన్ని రకాల డార్క్ ప్యాటర్న్‌ను 2026 జూలై నాటికి పూర్తిగా తొలగించాలి.ఆర్థిక ఉత్పత్తులను ప్రచారం చేసేటప్పుడు వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయకూడదు.ఏదైనా కొత్త సేవను అందించే ముందు లేదా అదనపు ఛార్జీ విధించే ముందు వినియోగదారుడి నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం తప్పనిసరి.వినియోగదారులకు కలిగే లాభాలు:తాము తీసుకునే సేవలు, వాటి ఛార్జీల గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుం ది.తెలియకుండా జరిగే లావాదేవీలు ఆగిపోతాయి.పారదర్శకమైన విధానాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కస్టమర్ల విశ్వాసం పెరుగుతుంది.ఈ నిర్ణయం డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, బాధ్యతాయుతంగా మార్చనుంది. వినియోగదారులు కూడా బ్యాంకింగ్ యాప్‌లను ఉపయోగించేటప్పుడు నిబంధనలను జాగ్రత్తగా చదవడం మంచిది.

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


## కేన్స్ టు మెట్ గాలా ఇంటర్నేషనల్ వేదికలపై ఇండియన్ ఫ్యాషన్ మ్యాజిక్



ఫ్యాషన్ ప్రపంచంలో ట్రెండ్స్ వస్తుంటాయి, పోతుంటాయి. కానీ, కొన్ని సాంప్రదాయ క్లాసిక్ డిజైన్లు ఎప్పటికప్పుడు కొత్త రూపం దాల్చి మళ్లీ వెలుగులోకి వస్తుంటాయి. ప్రస్తుతం మన భారతీయ సాంప్రదాయ వస్త్రమైన 'దుపట్టా' (చున్ని లేదా ఓణీ) అంతర్జాతీయ స్థాయిలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఒకప్పుడు కేవలం పండగలు, పెళ్లిళ్లు వంటి సాంప్రదాయ సందర్భాలకే పరిమితమైన ఈ వస్త్రం, ఇప్పుడు గ్లోబల్ లెవెల్‌లో ఒక మేజర్ స్టైల్ స్టేట్‌మెంట్‌గా రూపాంతరం చెందింది. హేలీ బీబర్ నుండి కెండల్ జెన్నర్ వరకు ఎంతోమంది పాశ్చాత్య సెలబ్రిటీలు అంతర్జాతీయ రెడ్ కార్పెట్ ఈవెంట్లలో దుపట్టా స్టైల్‌ను ధరించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు.బండేయు బ్లౌజ్..ఈ లేత రంగు షిఫాన్ చీరకు జతగా జాన్వీ టెక్స్చర్డ్ బండేయు బ్లౌజ్‌ను ధరించారు. ఇందులోని సూక్ష్మమైన ఎంబ్రాయిడరీ డిజైన్ ఆమె మోనోక్రోమ్ అవుట్‌ఫిట్‌కు మరింత అధునాతన రూపాన్ని తీసుకొచ్చింది. బ్లౌజ్ యొక్క పర్ఫెక్ట్ స్ట్రక్చర్, చీర యొక్క తేలికపాటి భంగిమను మరింత అందంగా ఎలివేట్ చేసింది. దీనికి తోడు వన్-షోల్డర్ శైలిలో చేసిన ఈ చీర కట్టు ఆమె రూపానికి ఒక విలక్షణమైన హుందాతనాన్ని తెచ్చిపెట్టింది.అయితే, ఈ మొత్తం అవుట్‌ఫిట్‌లోనే హైలైట్‌గా నిలిచింది ఆమె ధరించిన మ్యాచింగ్ దుపట్టా. మెడ చుట్టూ ఎంతో అందంగా చుట్టుకుని, వెనుక వైపుకు జాలువారుతున్న ఆ దుపట్టా డ్రాపింగ్ స్టైల్ ఈ లుక్‌కే ఒక క్రేజీ లుక్‌ను ఇచ్చింది. అంచులకు టాసెల్స్ (కుచ్చులు) అమర్చిన ఈ దుపట్టా, కరెంట్ ఇంటర్నేషనల్ రెడ్ కార్పెట్ మీద ట్రెండ్ అవుతున్న 'స్కార్ఫ్-ఇన్‌స్పైర్డ్' శైలిని ప్రతిబింబించింది. జాన్వీ లుక్ ఫోటోలను మనీష్ మల్హోత్రా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. "ఫ్రెంచ్ షిఫాన్ ఫ్రింజ్ చీరతో కూడిన మా బ్లూ హ్యాండ్-పెయింటెడ్ లుక్ ఇది. మన భారతీయ దుపట్టా నుండి స్ఫూర్తి పొంది, ప్రపంచవ్యాప్తంగా 2026 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ ది డ్రాప్' గ్ముతీ శీట్ స్త్రీవ

## ఆమె నా షర్ట్ పట్టుకొని.. చెడామడా తిట్టేసింది..



వైవిధ్యమైన సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారు. కామెడీ హీరోగా కెరీర్ మొదలు పెట్టిన నరేష్, సీరియస్ సినిమాలతోను ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఇటీవలే నరేష్ నటించిన సినిమాలు మంచి విజయాన్ని అందుకుంటున్నాయి. ఎన్నో వైవిధ్యమైన సినిమాలు చేసిన నరేశ్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ సినిమా కితకితలు. అల్లరి నరేష్, గీతాసింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన హాస్యభరిత చిత్రం కితకితలు తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఈ చిత్రం విడుదలైన తర్వాత సాధించిన విజయం, దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన విషయాలను నరేష్ గతంలో ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ చిత్రంలో గీతాసింగ్ వంటి నటిని హీరోయిన్‌గా తీసుకోవడం పట్ల మొదట తన తండ్రి, చిత్ర నిర్మాతతో సహా అనేకమందికి సందేహాలు కలిగాయని నరేష్ వెల్లడించారు. ఆ సమయంలో తాను కొన్ని హిట్స్‌లో ఉన్నందున, ఈ సబ్జెక్ట్, హీరోయిన్ ఎంపికపై ప్రశ్నలు ఒక ఐశ్వర్యా రాయ్ లాంటి భార్యను కోరుకునే వ్యక్తికి కల్పనారాయ్ లాంటి భార్య వస్తే ఎలా ఉంటుంది అనేదేనని నరేష్ వివరించారు. చిత్ర యూనిట్ లో కొంతమందిలో భయం ఉన్నప్పటికీ, నరేష్ తండ్రి కథపై పూర్తి నమ్మకం ఉంచారు. అయినప్పటికీ, బడ్జెట్ విషయంలో చాలా కట్టుదిట్టంగా వ్యవహరించారు. మొదట మూడు కోట్ల బడ్జెట్ అనుకున్నప్పటికీ, బయటి వారి సందేహాలు, "ఈ సినిమా ఆడుతుందా? లావు హీరోయిన్‌ను పెడితే ఎవరు చూస్తారు?" వంటి ప్రశ్నలతో బడ్జెట్‌ను 80-90 లక్షలకు తగ్గించారట. సినిమా షూటింగ్‌ను కూడా సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే నిర్వహించి, వారాంతాల్లో సెలవులు ఇచ్చారట. ఈ కట్టుదిట్టమైన బడ్జెట్‌తో తెరకెక్కిన కితకితలు సినిమా అంచనాలకు మించి ఎనిమిది కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి అద్భుత విజయం సాధించింది. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. గీతాసింగ్‌కు ఈ చిత్రం జీవితకాల గుర్తింపును తెచ్చిపెట్టిందని నరేష్ అన్నారు. ఈ రోజుకీ ఆమె ఎక్కడ కనిపించినా ప్రజలు ఆమెను కితకితలు హీరోయిన్‌గానే గుర్తిస్తారని, ఆమె అంతకు ముందు అనేక సినిమాలు చేసినప్పటికీ, ఈ చిత్రమే ఆమెకు నిజమైన "క్లెయిమ్ టు ఫేమ్" అని నరేష్ తెలిపారు. గీతాసింగ్ నటనకు, అంకితభావానికి నరేష్ ప్రశంసలు కురిపించారు. ఆమె సినిమా కోసం డబ్బింగ్ స్వయంగా చెప్పుకోవడంతో పాటు ఎంతో కష్టపడ్డారని, సినిమాలో నరేష్‌కంటే ఎక్కువ డైలాగులు ఆమెకే ఉన్నాయని గుర్తు చేశారు.

## మహేష్ బాబును అన్నయ్య అని పిలిచిన ఏకైక హీరోయిన్..



ఒకప్పటి చైల్డ్ ఆర్టిస్ట్, ప్రస్తుతం టాలీవుడ్, కోలీవుడ్‌లలో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీదివ్య.. మహేష్ బాబు గురించి షేర్ చేసిన కొన్ని పాత జ్ఞాపకాలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా శ్రీదివ్య తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక పాత ఫోటోను షేర్ చేస్తూ ఎమోషనల్ అయ్యారు. ఆ ఫోటోలో మహేష్ బాబు చిన్నారి శ్రీదివ్యను ఎంతో అపురూపంగా ఎత్తుకుని ఉన్నారు. ఈ అరుదైన ఫోటో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. వైరల్ అవుతున్న ఈ ఫోటో వెనుక ఒక అందమైన ఫ్లాష్‌బ్యాక్ ఉంది. మహేష్ బాబు కెరీర్ ప్రారంభంలో వై.వి.ఎస్. చౌదరి దర్శకత్వంలో వచ్చిన 'యువరాజు' (2000) సినిమాలో శ్రీదివ్య చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించారు.ఆ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన విశేషాలను శ్రీదివ్య ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. "నేను చాలా చిన్న వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించాను. 'యువరాజు' సినిమా షూటింగ్ సమయంలో సెట్స్‌లో మహేష్ బాబును చూసి ఎంతో ఆనందించేదాన్ని. అప్పట్లో ఆయన్ను 'అన్నయ్య.. అన్నయ్యా..' అని పిలిచేదాన్ని. నేను అలా పిలిచినప్పుడు ఆయన ఎంతో సరదాగా నవ్వుతూ నాకు చాక్లెట్లు ఇచ్చేవారు" అని శ్రీదివ్య చెప్పుకొచ్చారు. శ్రీదివ్య తన పాత జ్ఞాపకాలను పంచుకుంటూ చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో, ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఆ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన విశేషాలను శ్రీదివ్య ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. "నేను చాలా చిన్న వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించాను. 'యువరాజు' సినిమా షూటింగ్ సమయంలో సెట్స్‌లో మహేష్ బాబును చూసి ఎంతో ఆనందించేదాన్ని. అప్పట్లో ఆయన్ను 'అన్నయ్య.. అన్నయ్యా..' అని పిలిచేదాన్ని. నేను అలా పిలిచినప్పుడు ఆయన ఎంతో సరదాగా నవ్వుతూ నాకు చాక్లెట్లు ఇచ్చేవారు" అని శ్రీదివ్య చెప్పుకొచ్చారు. శ్రీదివ్య తన పాత జ్ఞాపకాలను పంచుకుంటూ

## టీమిండియా క్రికెటర్‌తో కోర్టు హీరోయిన్ ప్రేమాయణం!



కోర్టు సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించింది యంగ్ హీరోయిన్ శ్రీదేవి అప్పాల. ఇందులో జాబిలి పాత్రలో ఆమె అందం, అభినయానికి అందరూ ఫిదా అయ్యారు. ముఖ్యంగా శ్రీదేవి క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ కు యూత్ పడిపోయారు. సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. ఏకంగా రూ. 50 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టడంతో శ్రీదేవి క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. అందుకు తగ్గట్టుగానే ఇటీవలే బ్యాండ్ మేళం అంటూ మరో యూత్ ఫుల్ లవ్ స్టోరీతో మన ముందుకొచ్చిందీ అందాల తార. ఇందులోనూ కోర్టు మూవీ హీరో హర్ష్ రోషన్ తోనే కలిసి స్క్రీన్ షేర్ చేసుకుందీ అందాల తార. అయితే ఈ సినిమా పెద్దగా ఆడలేదు. కానీ శ్రీదేవికి మాత్రం మంచి పేరు తీసుకొచ్చింది. ఇప్పుడీ అందాల తార తెలుగుతో పాటు తమిళ, మలయాళ సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తోంది. అందులో 'హైకు'అనే ఓ క్రేజీ ప్రాజెక్టు కూడా ఉంది. తమిళ, మలయాళ భాషల్లో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో హీరోగా ఏగన్ నటిస్తున్నాడు. అలాగే , 'మిన్నల్ మురళి' ఫేమ్ ఫెమినా జార్జ్ మరో కీలక పాత్రలో కనిపించనుంది. . విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై డాక్టర్ అరుళనందు, మాథ్యో అరుళనందు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.మా అమ్మ కోరిక తీరింది.. జబర్దస్త్ కెవ్వు కార్తీక్ ఎమోషనల్ పోస్ట్‌సినిమాల సంగతి పక్కన పెడితే తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తోంది శ్రీదేవి. గతంలో తనతో కలిసి నటించిన హర్ష్ రోషన్ తో ప్రేమలో ఉందని ప్రచారం జరిగింది. అయితే అవన్నీ పుకార్లనని కొట్టి పారేసింది శ్రీదేవి. ఇప్పుడు ఓ టీమిండియా యంగ్ క్రికెటర్ తో శ్రీదేవి ప్రేమలో ఉందంటూ కొన్ని వార్తలు వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఐపీఎల్ లో అదరగొడుతోన్న ఓ యంగ్ సెన్సేషన్ తో శ్రీదేవి పేరును ముడిపెడుతూ కొన్ని పోస్టులు నెట్టింట వైరలవుతున్నాయి. అయితే ఇవన్నీ వట్టి రూమర్లేనని తెలుస్తోంది. కొందరు నెటిజన్లు కావాలని ఈ రూమర్స్ ను క్రియేట్ చేశారని తెలుస్తోంది.

## ఆ పాట అలా రాయకుండా ఉంటే బాగుండేది అనిపించింది.



సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి ఒకానొక సందర్భంలో తన పాటల రచనపై చేసిన ఆత్మ విమర్శ, నిరంతర ఎదుగుదల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది. తన సుదీర్ఘ రచనా ప్రస్థానంలో "ఈ పాట ఇలా రాయకుండా ఉంటే బాగుండేది" అని తనకు అనిపించిన సందర్భాలు ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా స్పందించారు. అనుభవం పెరుగుతున్న కొద్దీ తన భావాలు స్థిరపడుతున్నాయని, అప్పుడు గతంలో తాను తెలిసిగాని తెలియకగాని బాధ్యతారహితంగా వ్యవహరించి ఉంటానా అని వెనక్కి వెళ్లి చూసుకుంటానని ఆయన వివరించారు. ప్రేక్షకులు ఒక పాటను మెచ్చుకున్నప్పుడు, అది కేవలం కవి ప్రతిభకు మాత్రమే కాకుండా, వారి స్వంత అభిరుచికి ఇచ్చిన మన్నన అని సిరివెన్నెల స్పష్టం చేశారు. "మీరు మొట్టమొదట తెలుసుకోవాల్సింది మీరు ఎప్పుడు మెచ్చుకున్నా, మీరు ఎప్పుడు ఒక గౌరవాన్ని ఇచ్చినా అది మీ అభిరుచికి మీరు ఇచ్చిన మెప్పుదల" అని ఆయన అన్నారు. అభిరుచిని గుర్తించి, దానిని పెంచుకోగలగడమే ముఖ్యమని ఆయన భావించారు. తన రచనలు ప్రశంసలు అందుకోవడంతో పాటు, నిర్మాణాత్మక విమర్శలను కూడా ఆహ్వానించాలనే ఉద్దేశాన్ని తెలియజేశారు.ఒకానొక పాటలో "సెల్ ఫోన్ లో సొల్లు కారుస్తూ" అనే వాక్యం తనను చాలా చికాకు పెట్టిందని, అలాంటి వాక్యం ఉన్న పాట పెద్ద హిట్ కావడం విచిత్రమని ఆయన పేర్కొన్నారు. ఈ వాక్యంపై ఎవరూ తనను ప్రశ్నించకపోవడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "నీకేం పోయేకాలం రా ఇలా రాసావ్ అని అడగాలి కదా మీరు" అని ప్రేక్షకులను ఉద్దేశించి అన్నారు. తాను ఆ వాక్యాన్ని రాయకపోయినప్పటికీ, అలాంటి పదజాలం పట్ల సమాజంలో విమర్శ లేకపోవడం పట్ల ఆయన ఆవేదన చెందారు. ప్రాంతాలను బట్టి పదాలకు అర్థాలు మారుతాయని, ఒక ప్రాంతంలో సాధారణమైన పదం మరొక ప్రాంతంలో బూతుగా భావించబడవచ్చని ఆయన వివరించారు. తెలియకుండా జరిగే ఇలాంటి తప్పులు రచనా ప్రస్థానంలో ఉంటాయని ఆయన అంగీకరించారు.

## ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ మూవీ పవర్ ఫుల్ గ్లింప్స్ వచ్చేసింది..



టైటిల్ కూడా అద్దిరిపోయిందిగా

దేవర, వార్ 2 వంటి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తర్వాత యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన మరో పాన్ ఇండియా చిత్రం డ్రాగన్. కేజీఎఫ్, సలార్ వంటి సినిమాలతో దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన ప్రశాంత్ నీల్ ఈ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ ను తెరకెక్కిస్తున్నాడు. కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే బాలీవుడ్ స్టార్ హీరో అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాలకు తన సంగీతంతో ఊపిరి పోసిన రవి బ్రసూరే ఈ మూవీకి కూడా స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకొంటోన్న ఈ క్రేజీ పాన్-ఇండియా విజువల్ వండర్ వచ్చే ఏడాది జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో బుధవారం ( మే 20) ఎన్టీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని డ్రాగన్ చిత్ర బృందం ఒక సర్ ప్రైజ్ ఇచ్చింది. సుమారు 4 నిమిషాలకు పైగా నిడివి ఉన్న గ్లింప్స్ ను రిలీజ్ చేసింది. ఇందులో ఎన్టీఆర్ గతంలో ఎన్నడూ కనిపించినంత పవర్ ఫుల్ లుక్ లో కనిపించారు. ప్రస్తుతం ఈ గ్లింప్స్ ఎన్టీఆర్ అభిమానులకు పూనకాలు తెప్పిస్తోంది. బీజీఎమ్ కూడా అద్దిరిపోయిందన్న కాంప్లిమెంట్స్ వస్తున్నాయి.కాగా ఎన్టీఆర్ బర్త్‌డేకు సరిగ్గా 8 నిమిషాల ముందే, అంటే మే 19 రాత్రి 11:52 గంటలకు 'గ్లింప్స్ ఆఫ్ డ్రాగన్' పేరుతో సోషల్ మీడియా వేదికలతో పాటు, ఎంపిక చేసిన కొన్ని థియేటర్లలో మిడ్‌నైట్ స్క్రీనింగ్స్ ద్వారా గ్లింప్స్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. దీంతో అర్ధరాత్రి నుంచే ఎన్టీఆర్ అభిమానులకు పండగ వాతావరణం మొదలైంది. డ్రాగన్ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ తో అత్యంత

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907